




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 96, పేజీలు - 08

ఆదివారం, జులై 4, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







### ఈ నెలాఖరులోగా

# ఇందిరమ్మ ఇండ్లు

**- మొదటి విడతలోనే 4.5 లక్షల ఇళ్లు**

- **తెలంగాణ పేదలకు మంత్రి పొంగులేటి గుడ్ న్యూస్**
- **నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ తొలి విడత**
- **తొలివిడతలోనే నాలుగున్నర ఇండ్ల పంపిణీకి సిద్ధం**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఇప్పటికే ఉచిత బస్సు పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి పెంపు, రైతు రుణమాఫీ పథకాలు అమలు చేస్తుండగా ఇప్పుడు పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ నెలాఖరులోపే మొదటి విడత ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతి గ్రామంలో అర్హులైన వాళ్లంతా ఇళ్లు నిర్మించుకున్నట్టుగానే ఈ ప్రభుత్వం కూడా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఇస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. శనివారం (ఆగస్టు 03న) రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క పర్యటించారు. గాంధీ నగర్ క్రాస్ మైలారం గుట్టపై ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ ఏ వేదికపైకి ఎక్కినా డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి మాయమాటలు చెప్పారని తన సొంత నియోజకవర్గంలో నిర్మించిన ఇండ్ల ఫొటోలను పేపర్లలో వేయించుకుని ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో ఓట్లు అడిగారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ కేవలం లక్షన్నర డబుల్ బెడ్ రూం ఇండ్లు మాత్రమే నిర్మించి ఇవ్వగా ఇప్పుడు వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలోనే ఏకంగా నాలుగున్నర లక్షల ఇండ్ల నిర్మించబోతున్నట్టు తెలిపారు.మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా నడిపిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వంపై ఆర్థికంగా ఎంత భారం పడుతున్నా రైతు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 7 లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసిందని వివరించారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి రుణమాఫీ అమలు చేస్తున్నారని పొంగులేటి తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేశామని ఈ నెలాఖరు వరకు 2 లక్షల వరకు ఉన్న రుణాలు కూడా మాఫీ చేస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన పనిముట్లలో ఇవ్వాల్సిన రాయితీలను బీఆర్ఎస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు.

కాంగ్రెస్ సర్కార్ మాత్రం రైతును రాజుగా చేసేందుకు రుణమాఫీతో పాటు రైతు భరోసా, వ్యవసాయ పనిముట్లపై రాయితీ, పంట ఇన్సురెన్స్, విత్తనాలపై రాయితీలు ఇస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

6లో ▶

# ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి

**- ఆర్థికవేత్తల సదస్సులో ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్‌లో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహార, పోష్టికార భద్రతకు పరిష్కారాలు చూపేందుకు భారత్ పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 65 ఏళ్ల తర్వాత ఇండియాలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎకానమిస్ట్స్ సదస్సులో ఆయన మాట్లాడారు. సమగ్ర వ్యవసాయ విధానంపై 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ఫోకస్ పెట్టినట్లు ప్రధాని మోదీ తెలిపారు. గతంలో ఇండియాలో ఈ సమావేశాన్ని నిర్వహించినప్పుడు, అప్పుడే భారత్ స్వతంత్ర్యాన్ని సాధించిందని, ఆ సమయంలో దేశం వ్యవసాయ, ఆహార భద్రత సవాళ్లను ఎదుర్కొన్నదన్నారు. ఇప్పుడు భారత్ ఆహార మిగులు దేశంగా మారిందన్నారు. పాలు, పప్పు దినుసులు, మసాలాలు ఉత్పత్తి చేయడంలో భారత్ నెంబర్‌వన్‌గా ఉందన్నారు. ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయలు, దూది, చక్కెర, టీ పొడి ఉత్పత్తిలో ఇండియా రెండవ స్థానంలో ఉన్నట్లు ప్రధాని మోదీ

6లో ▶



### తెలంగాణలో

# కొత్త రెవెన్యూ చట్టం

**- కీలక ప్రకటన చేసిన మంత్రి పొంగులేటి**
**- 18 రాష్టాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి కొత్త చట్టం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన మార్క్ వేసుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకోనుంది. తెలంగాణ కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురానున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

6లో ▶

# ప్రతి ఒక్క వినతికి పరిష్కారం

**- టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబు భరోసా**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నుంచి ఎన్ని వినతులు వచ్చినా వాటన్నింటినీ పరిష్కారమే లక్ష్యం గా పెట్టుకున్నానని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. పార్టీ కార్యాయంలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. గత 5ఏళ్ల కాలంలో జరిగిన రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని రెవెన్యూ సమస్యలకు కారణమై, అక్రమాలకు పాల్పడిన అధికారులు పై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రతీ మండలంలోనూ ఓ భూ కుంభకోణం వెలుగు చూస్తోందని రికార్డులు కూడా తారుమారు చేశారన్నారు.

**భూ సంబంధింత సమస్యలే ఎక్కువ**

భూముల రీ సర్వే అస్తవ్యస్తంగా జరగటం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ప్రతీ జిల్లాలో కూడా రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులు స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. రెవెన్యూశాఖను ఎంత దారుణంగా నిర్వీర్యం చేశారో మదనపల్లి ఘటనే ఓ ఉదాహరణ అని స్పష్టం చేశారు. 100 రోజుల్లో దెబ్బతిన్న

6లో ▶

### రాహుల్‌జీ

# హైదరాబాద్ రండి

**- ఆహ్వానించిన కేటీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలండర్‌పై విమర్శల వాడిని బీఆర్ఎస్ పెంచింది. ఎన్నికల టైంలో గల్లీగల్లీకి తిరిగిన కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తోంది. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మోసం చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా జాబ్ క్యాలండర్‌పై విమర్శలు చేసిన కేటీఆర్ రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని

6లో ▶

### బొత్సకు ప్రత్యర్థిగా

# బలమైన అభ్యర్థి

**- ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీపై కూటమి కసరత్తు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో హోరాహోరీ పోరు జరిగే అవకాశం ఉంది. వైఎస్ఆర్‌సీపీ తరపున అభ్యర్థిగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణను జగన్ ఖరారు చేశారు. కూటమి కూడా ఇప్పుడు బొత్సకు ధీటైన అభ్యర్థిని బరిలోకి దింపేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. అనకాపల్లి టీడీపీ నేత పీలా గోవింద్ సత్యనారాయణతో పాటు పెందుర్తి నేత గండి బాబ్జీ కూడా ఎమ్మెల్సీ టిక్కెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. బొత్సను ఢీ కొట్టగలిగిన అభ్యర్థిని

6లో ▶

### ఎల్ఆర్ఎస్

# మూడు నెలలోనే పూర్తి

**- తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామన్నారు ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. శనివారం లేఅవుట్ రెగ్యులరైజేషన్‌పై కలెక్టర్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భూపాలపల్లి పర్యటనలో ఉన్న రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ దరఖాస్తుదారుల పరిష్కారం కోసం నాలుగేళ్లుగా వేచిచూస్తున్నట్లు తెలిపారు. వీటి పరిష్కారం కోసం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు

6లో ▶

# అసెంబ్లీ సమావేశాలపై కాటిపల్లి అసహనం

**- బీఆర్ఎస్‌ను తిట్టటం తప్ప సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్న**
**- బ్లాక్ టికెట్లు అమ్మేవాళ్లకంటే దారుణంగా మాట్లాడుతున్నారని విమర్శ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ సమావేశాల్లో పూర్తిగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిట్టటం తప్ప సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తారో చెప్పలేదని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయని హితవు పలికారు. బ్లాక్ టికెట్లు అమ్ముకునే వాళ్లు కూడా మంచిగా మాట్లాడుతారని శాసనసభలో ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడటం బాధాకరమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరు ఏ మాత్రం ప్రజలకు ఉపయోగపడేలా లేదన్నారు. ఏదో బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని పెట్టారని తప్ప ఉపయోగపడేది ఏదీ లేదన్నారు. ప్రభుత్వంపై చాలా అప్పులున్నాయంటూ సీఎం, మంత్రులు చెప్పుకొచ్చారని గుర్తు చేసిన కాటిపల్లి మరి లక్షన్నర కోట్లతో మూసీని ఎలా

6లో ▶

# త్వరలో కొత్త రేషన్ కార్డులు

- అర్హత ఉన్నవారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని హామీ
- రైతు రుణమాఫీతో దేశ చరిత్రలోనే తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్న డిప్యూటీ సీఎం
- రెప్పపాటు సమయం కూడా కరెంట్ పోకుండా ఇవ్వాలనేది ప్రభుత్వం లక్ష్యమన్న భట్టి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. అర్హత ఉన్నవారందరికీ ఇస్తామని హామీ ఇచ్చారు. శనివారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీతో దేశ చరిత్రలోనే తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు. లక్ష్యానికి అనుగుణంగా అందరికీ మాఫీ చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో

6లో ▶

### ప్రముఖ నాట్యకారిణి

# యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

**- ఢిల్లీలోని ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచిన యామినీ కృష్ణమూర్తి**
**- చిత్తూరు జిల్లా మదనపల్లెలో జన్మించిన యామినీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తన నాట్యంతో భారత దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తింపజేసిన ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి ఇక లేరు. 84 ఏళ్ల యామినీ కృష్ణమూర్తి వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ కన్నుమూశారు.

6లో ▶

# తెలంగాణలో 8 మంది ఐఏఎస్‌లను బదిలీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరోసారి ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయన్ని రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమీషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది ప్రభుత్వం. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు

6లో ▶

# తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ రాజకీయ సుడిగుండంలో ఖేదం- మోదం?

మంథని ( ప్రశ్న న్యూస్) భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ పాలనను దాస్య సుంకలాల నుండి భారత ప్రజలు విముక్తికై పోరాటం చేసి స్వాతంత్రాన్ని సంపాదించి మేధావుల మధ్య వైశ్యామ్యాలు లేకుండా పోరాడినారు స్వాతంత్రం చిందించిన తర్వాత భారతదేశం సంస్థానాలుగా ప్రెసిడెన్సీలుగా ప్రావిన్సులుగా విభజింపబడినవి వాటిని ఐక్యత కోసం భారతదేశాన్ని సమైక్యం చేయడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికై రాజ్యాంగ స్ఫూర్తితో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా నిమ్న జాతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి రాజ్యాంగంలో అధికరణలు, ఆర్టికల్స్ ,షెడ్యూల్స్, విభాగాలను వివిధ హక్కుల ద్వారా భారత సమాజం అసమానతలు లేకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. రాజకీయ విష కౌగిలిలో రాజకీయ నాయకులు అంతరాలు సృష్టించే రాజకీయ లబ్ధి పొందుతున్నారు. షెడ్యూల్డ్ కులాల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు పాటుపడితే ఎస్సీల కుల వర్గీకరణ ఎందుకు వస్తుంది? ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ సుడిగుండంలో పడి మెజార్టీ ఎస్సీ వర్గాలకు వత్తాసు పలికి కులాల మధ్య కొట్లాటలు పెట్టి అది చేస్తాం ఇది చేస్తాం అని ఆశలు పెట్టి అధికారం పొందుతున్నారు. ఎస్సీ కులాలలో ఎక్కువ ఉప కులాలు ఉన్నా వర్గానికి చట్టసభలలో న్యాయస్థానాలలో ఎస్సీ వర్గీకరణ ఛాలెంజ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం 1999లో టిడిపి పార్టీ ఎస్సీ మాదిగ , ఉప కులాలకు వత్తాసు పలికి రామచంద్రన్ రాజు కమిషన్ వేసి ఎ-1 ,బి-7 ,సి -6-డి -1 వర్గీకరణకు ప్రోత్సహించి సుప్రీంకోర్టులో గెలవడం జరిగింది. తదానంతరము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు. ఇట్టి ఎస్సీ వర్గీకరణ పై ఎస్సీ మాలలు రివ్యూ పిటిషన్ను విచారణకు వేస్తే సుప్రీంకోర్టులో వాదోపవాదాలు జరిగి ఎస్సి వర్గీకరణ రాష్ట్ర సమస్య కాదు దేశ సమస్య సామాజిక సమస్య రాజ్యాంగా మౌలిక సూత్రాలను ఉల్లంఘించే హక్కు ఎవరికీ లేదని తర్ఫీదు విధించి . తీర్పును కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటు కాదని పార్లమెంటులో 2/3 వంతు మెజార్టీతో సభ్యులు ఒప్పుకొని ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణ చేయవచ్చని సూచించింది. ఎస్సి మాదిగ కులానికి కొమ్ముకాస్తున్న మందకృష్ణ మాదిగ శాంతియుతంగా కొనసాగించినందుకు ధన్యవాదాలు. కులాల వర్గీకరణ కోసం ఉన్నంత ఆసక్తి. మందకృష్ణ మాదిగకు రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ కులాల సాధికారత కోసం లేదు. ఎస్సీ. వర్గీకరణను అంటిపెట్టుకొని ఆయన ఏమేమి సాధిస్తున్నాడో ప్రజలకే తెలియాలి . దేశంలో ఉన్న అత్యున్నత న్యాయస్థానం ఒకప్పుడు ఎస్సీ కులాల వర్గీకరణ వద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది ఇప్పుడు అదే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పించింది. స్వతంత్రంగా వ్యవహరించే జ్యుడిసరి వ్యవస్థలలో ఎవరి కబంధహస్తాలలో ఉన్నట్టు. కత్తికి రెండు పదునైన పారిష్యాలు ఉన్నట్టు అత్యున్నత న్యాయస్థానం వ్యవహరిస్తున్నది దాదాపు మూడు సంవత్సరాలు శ్రమించి అహర్నిశలు కష్టపడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమా ఈ తీర్పు. గతంలో రెండవసారి 2004 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉషా మేహత కమిషన్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో చట్టం చేసి పంపితే . వర్గీకరణకు సుప్రీంకోర్టులో వాదోపవాదాలు జరిగి వర్గీకరణను అత్యున్నత న్యాయస్థానం కోట్టి వేయడం జరిగింది ప్రస్తుత రాజకీయాలను శాసిస్తున్న బిజెపి ప్రభుత్వం ఎస్సీలలో తారతమ్యాలు సృష్టించి ఎస్సీ మాదిగ కులానికి వత్తాసు పలికి ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టులో కేసు ద్వారా వర్గీకరణ చేశారు. ఎస్సీ వర్గాలపై కేంద్ర ప్రభుత్వం సాధికారత కొనసాగితే ఈ ఎస్సీ వర్గీకరణ ఎందుకు వస్తుంది. 1950 సంవత్సరంలో భారత దేశ జనాభా దాదాపు 40 కోట్లు రాజ్యాంగంలో అప్పుడు ఎస్సీలకు 15% రిజర్వేషన్లను అమలు చేశారు కాలమాన ప్రకారం ఎస్సీ కులాల జనాభా పెరిగినందున రిజర్వేషన్ 21 శాతానికి పెంచడం కొరకు మందకృష్ణ మాదిగ ఎందుకు ఉద్యమాలు చేస్తలేడు. దీంట్లో ఎస్సీ కులాలకు అర్థం కావడం లేదు భారతదేశంలో దాదాపు మొత్తం6748 వివిధ కులాలు సుమారుగా ఉన్నాయి మరి ఎస్సీ కులాల వర్గీకరణ లాగానే మిగిలిన కులాలు వర్గీకరణ కోసం కొట్లాడితే ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వ పరిస్థితి ఏంది,? కులాల మధ్య బిజెపి ప్రభుత్వం కొట్లాటలు పెట్టి మీ కంటిని మీరే పొడుచుకోండని తమాషా చూస్తుంది .ఇప్పుడు ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శించి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ రాష్ట్రములో అమలు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక వర్గాన్ని ప్రోత్సహిస్తుంది.? ఇంకొక వర్గాన్ని అదో గతిపాలు చేస్తుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉన్న మాలలు సైనికుల లాగా పనిచేసి కాంగ్రెస్ విజయానికి మా వంతు పాత్ర ఎంతగానో ఉంది ఈ విషయాన్ని తెలుసుకోవడం లేదు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ఇప్పుడున్న ప్రభుత్వానికి మాలలు తగిన బుద్ధి చెబుతారు ఇకనుండి అయినా మాలలు మాదిగల హక్కులకు భంగం వాటిల్లకుండా మాలలు ఐక్యతతో కలిసికట్టుగా జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్లు సాధించడానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కుడుమంటే పండు అన్నట్టుగా మాదిగలు వర్గ ,కుల ,వర్ణ, తారతమ్య భేదాలు సృష్టించకుండా వ్యవహరించి 21 శాతం రిజర్వేషన్ల పెంపుదలకై



కలిసికట్టుగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇప్పుడున్న 15% రిజర్వేషన్లను ముక్కలు, చెక్కలు, వక్కలుగా, వర్గీకరించకుండా కొమ్ములాటలు చేయవద్దని మాలలు విజ్ఞప్తి చేస్తున్నారు మందకృష్ణ మాదిగకు రెండు శాతం ఉన్న కులాలకు ఈ డబ్ల్యూ ఎస్10. శాతం రిజర్వేషన్లను పెంచితే మీరు ఎక్కడ ఉన్నట్టు ఎస్సీ రిజర్వేషన్లు 15 శాతం నుండి 21 శాతానికి పెంచడానికి ఉన్న అడ్డంకులు ఏమిటి .ఇకనుండి అయినా దుకాణం 21% పెంచడానికి పోరాటము చేద్దాం, ప్రస్తుత సమకాలిన అంశాలు అనేకం ఉన్నాయి అనేక సమస్యలు కూడా ఉన్నాయి దేశ అభివృద్ధిని బాగుపరిచే మనసుండాలి కాబట్టి ఎస్సీ కులాలలో మాదిగ మాల అని సృష్టించబోకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక లక్ష్యముతో పెట్టినట్టే రిజర్వేషన్ ఫలాలను రాబందుల లెక్క పీక తింటే ప్రస్తుత కాలంలో ఆయన జీవించి ఉంటే ఎంతో బాధపడేవారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలంటే ఇలాంటి చౌకబారు చర్యలకు పాటుపడి అమ్ముడుపోకు. ఈ పరిస్థితులలో రెండు శాతం జనాభా ఉన్న వారు రాష్ట్రాలను కేంద్రాలను శాసిస్తే. ప్రస్తుతం మనం ఇరవై ఒక్క శాతం ఉన్న మన జనాభా ఎన్ని రాష్ట్రాల అధికారాన్ని కైవసం చేసుకోవాలి .ఇది నీ విజ్ఞతకే వదిలిపెడుతున్నాము. ఇక్కడి నుండైనా మాలలు., మాదిగలలో విభేదాలు సృష్టించకుండా ఉండి ఐక్యంగా మన జాతి పురాభివృద్ధికి పాటుపడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మంథని మండలంలోని వివిధ సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లతో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ B రాజు సమావేశం నిర్వహించడం జరిగింది.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధి. సమాజంలో సోషల్ మీడియా పాత్ర చాలా ముఖ్యమైనదని సమాచారాన్ని త్వరితగతిన ఇతరులకు చేరవేయడంలో సోషల్ మీడియా పాత్ర చాలా కీలకమైనదని చెప్పడం జరిగింది. ఇట్టి సమావేశంలో సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్ లకు పలు సూచనలు చేయడం జరిగింది. సోషల్ మీడియాలో విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా గ్రూపులో ఎటువంటి పోస్టులుపెట్టిన అనుచితమైన పోస్టులు పెట్టిన దానికి గ్రూప్ అడ్మిన్ నే బాధ్యున్ని చేసి వారి పైన కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది ఎవరైనా సోషల్ మీడియా గ్రూపులో అనుచితమైన పోస్ట్ పెట్టితే వారిని వెంటనే ఆ సోషల్ మీడియా గ్రూపు నుండి తొలగించి అట్టి వారి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయాలని సూచించడం జరిగింది. సోషల్ మీడియా గ్రూపులలో అనుచితమైన అసభ్యకరమైన పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిని ఎవరినైనా ఉపేక్షించేది లేదని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగింది

## తల్లిపాల వారోత్సవాలో గర్భిణీ స్త్రీలు

### బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కౌడిపల్లి మండల పరిధిలోని బుజరంపేట్ , వెంకటాపూర్ గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలలో శనివారం నాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుల్తానా ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల భాగంగా ఏడు నెలల పిల్లలకు అన్నప్రసాన చేయించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు తదుపరి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుల్తానా మాట్లాడుతూ చిన్న పిల్లల బరువు ఎత్తు కొలతలు పరిశీలించి శిశువు పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించాలని తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అలాగే గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవలసిన ఆహార పదార్థాలపై పలు సూచన చేశారు తల్లిపాల వారోత్సవాల భాగంగా ప్రతి ఒక్కరు పాల్గొని అవగాహన సదస్సు నిర్వహిస్తామని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుల్తానా పేర్కొన్నారు అనంతరం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం పరీక్షలు నిర్వహించి పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మహేశ్వరి, సద్గుణ, లక్ష్మీ రేణుక, ఏఎన్ఎం మాధురి రవళి, ఆశ వర్కర్ కమల కుమారి, శ్యామల మంజుల పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంపై అవగాహన సదస్సు

### - స్పెషల్ ఆఫీసర్. శ్రీనివాస్

ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచ్ఛందనం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో కార్యదర్శులకు, ప్రత్యేక అధికారులకు, అంగన్వాడి టీచర్లకు, ఆశ వర్కర్లకు, వ్యవసాయ అధికారులకు, ఫారెస్ట్ అధికారులకు, అధికారులకు ఇలా ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి కి ఈ కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం తమ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెత్తాచెదాన్ని తొలగించి అక్కడ మొక్కలు లేకపోతే మొక్కలు నాటించాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభంలో దోమల పెరుగుదల దోమలతో మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జ్వరం రాకముందే జాగ్రత్త పడు తుందని అందుకనే ప్రతి ఒక్కరి సహకారం ఉండాలి అని ఆయన అన్నారు. ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచదనం కార్యక్రమం ప్రతి ఒక్కరికి అందాలి కాబట్టి టీచర్లు, ఉపాధి హామీ ఆఫీసర్లు, సెక్రెటరీలు వీళ్ళందరూ సహకారం ఉండాలని



గ్రామంలో తమ తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రజలకు అవగాహన ఎలా కలిగించాలి దానిపై వివరణ ఇస్తూ వర్షాకాలం వచ్చింది కాబట్టి నీళ్లలో దోమలు తయారైతే నీళ్లలో అంటే టీ స్పూన్ అంత నీళ్లు ఒకచోట నిలబడ్డాగాని దోమలు ఏర్పడి ప్రాణాంతక మైన డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుంది కాబట్టి ముందు జాగ్రత్తగా స్వచ్ఛదనం చేసి అదే జాగాలో మొక్కలు నాటి పచ్చదనంగా చేయలని అన్నారు. ఐకె పి సునీత మాట్లాడుతూ మహిళలందరికీ తెలియజేయునది ఏమనగా దోమలు తయారు కాకుండా చూడాలి తమ చుట్టుపక్కల ఉన్న ఖాళీ ప్రదేశాలలో కొబ్బరి చిప్పలు సైకిల్ టైర్లు గాని నీటి నిలువనుంచే పాత్రలు



అన్నిటిని తీసి ఒకచోట పేర్చి నీళ్లు ఎక్కడ కూడా కనిపించకుండా చూడాలని ఆమె పిలుపునిచ్చారు.ఉపాధి హామీ ఏపియమ్ వినోద మాట్లాడుతూ హరితహారం కింద మొక్కల్ని నాటమో అవి ఎక్కడెక్కడ ఉన్నాయి ఎలా ఉన్నాయి ఏ స్థితిలో ఉన్నాయి చూసి ఒకవేళ మొక్కలు చనిపోతే వాటి స్థానంలో వేరే మొక్కలు నాటి పిచ్చి మొక్కలు పెరిగితే వాటిని తొలగించి పచ్చదనం ఏర్పాటు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో బాలకృష్ణ, ఐకెపి ఏపీఎం సునీత, ఉపాధి హామీ ఏపిఎం వినోద వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్‌గా ప్రతాప్ సింగ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా హార్టికల్చర్ (ఉద్యానవన) శాఖ అధికారిగా ప్రతాప్ సింగ్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన ప్రతాప్ సింగ్‌ను మెదక్ జిల్లాకు బదిలీ చేయగా... ఇప్పటి వరకు మెదక్‌లో విధులు నిర్వహించిన హార్టికల్చర్ ఆఫీసర్ నర్సయ్యను కార్పొరేట్ ఆఫీసుకు బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ..మెదక్ జిల్లాకు బదిలీపై రావడం ఎంతో ఆనందంగా ఉందని.తన విధులన సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో ఉద్యానవన సాగును మరింత ప్రోత్సహిస్తానని తెలిపారు. రైతులు ఉద్యానసాగుకు సంబంధించి ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా తనను సంప్రదించవచ్చని ప్రతాప్ సింగ్ తెలిపారు.

## నిజాయితిని చాటుకున్న హెూంగార్డ్ విష్ణు

### ట్రాఫిక్ ఎస్సై చేతులమీదుగా ఫోన్ అప్పగింత



గద్వాల(ప్రశ్న న్యూస్ )పట్టణంలోని రాజీవ్ మార్గ్ నందు శనివారం హెూంగార్డ్ విష్ణు విధులు నిర్వర్తిస్తున్న సమయం లో బైక్ పై వెళ్తున్న ఓ వ్యక్తి మొబైల్ అనుకోకుండా ఆ వ్యక్తి ప్యాంట్ వెనుక జేబులో నుండి కిందకు పడిపోయింది. అప్పుడే అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ కు కనపడటం తో ఆ మొబైల్ ను తీసుకుని ట్రాఫిక్ కార్యాలయం లో ఉన్న ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు చేతికి ఇవ్వడం జరిగింది.ఆ వ్యక్తి తన మొబైల్ కు కాల్ చేయడంతో నీ మొబైల్ ఇక్కడ ఉంది రండి అని చెప్పడంతో ఆ వ్యక్తి ఆ మొబైల్ కి సంబంధించిన బాక్స్ మరియు ఇన్సూరెన్స్ పత్రాలు చూపించడంతో తనదే అని నిర్ధారణ కావడంతో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మరియు హెూంగార్డ్ విష్ణు చేతుల మీదుగా ఆ వ్యక్తికి మొబైల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తన నిజాయితీని చాటుకున్న హెూంగార్డును ట్రాఫిక్ ఎస్ఐ అభినందించారు. అనంతరం మొబైల్ పడెసుకున్న వ్యక్తి ట్రాఫిక్ ఎస్ఐకి మరియు హెూంగార్డ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## రామంతపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో క్యాబినెట్ సెర్మని



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంత పూర్ శ్రీ చైతన్య పాఠశాలలో క్యాబినెట్ బాడ్జ్ సెర్మని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ట్రాఫిక్ సి.ఐ.జి. లక్ష్మి మాధవి హాజరై స్కూల్ క్యాబినెట్ ను అభినందించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా లక్ష్మీ మాధవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు చదువులో చక్కని ప్రతిభ కనబరిచే విధంగా చదువుతో పాటు క్రమశిక్షణ, ఆటపాటలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలతో రాణించాలని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని దేశ పురోగాభివృద్ధికి పాటు పడాలని సూచించారు.డీన్ నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమాల వల్ల నేటి యువత సన్మార్గంలో నడిచి తమ ఉజ్వల భవిష్యత్ కోసం మంచి పునాది వేస్తారని అభినందిస్తూ వారికి తగిన విధులను నిర్వర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా ఏ.జి.యం. మహమ్మద్ అలి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జోన్ ఎగ్జిక్యూటీవ్ డీన్ పుల్లారావు, కో ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, ఇంచార్జులు కనకయ్య, అరుణ్ కుమార్, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెదక్ సబ్ రిజిస్ట్రార్ గా ఎం. శ్రీలత



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ సబ్ రిజిస్ట్రార్ గా ఎం. శ్రీలత శనివారం బాధ్యతలు చేపట్టారు.కామారెడ్డి సబ్ రిజిస్ట్రార్ గా రెండున్నర సంవత్సరాలు పనిచేసిన శ్రీలత రాష్ట్ర వ్యాప్త బదిలీల్లో భాగంగా మెదక్ సబ్ రిజిస్ట్రార్ గా బదిలీ పై వచ్చారు. ఇప్పటివరకు మెదక్ లో సబ్ రిజిస్ట్రార్ గా పని చేసిన శ్రీలత సిద్దిపేట సబ్ రిజిస్ట్రార్ గా బదిలీ పై వెళ్లారు. నూతనగా బదిలీపై వచ్చిన సబ్ రిజిస్ట్రార్ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ లు చేయడం జరుపుతామని తెలిపారు. ఇల్లీగల్ రిజిస్ట్రేషన్ల కు ఎలాంటి ఆస్కారం లేదన్నారు.అసైన్డ్, ఇరిగేషన్,వక్ఫ్, మున్సిపల్, దేవాదాయ పోరంబోకు భూములకు రిజిస్ట్రేషన్ లు చేయడం కుదరదని తెలిపారు .రిజిస్ట్రేషన్ శాఖ నిబంధనలకు లోబడి పనులు జరుగుతాయన్నారు. ఆఫీసులో ఉండే ఉద్యోగులు సిబ్బంది అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యోగులంతా సమయపాలన పాటించాలని ఆమె ఆదేశించారు. అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఉద్యోగులు, సిబ్బంది సమన్వయం తో ముందుకు సాగుతానని ఆమె స్పష్టం చేశారు.

## నూతన సబ్ రిజిస్ట్రార్ న్ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



గద్వాల(ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలో నూతన సబ్ రిజిస్ట్రార్ గా వచ్చిన ముబషీరు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ్ల రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ పనిచేసి బదిలీపై వనపర్తికి వెళ్తున్న సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కిష్టారెడ్డి పేట సమస్యలు పరిష్కరించండి

**అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు**

**ఈర్ల రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**




అమీన్పూర్ (ప్రశ్నన్యూస్) కిష్టారెడ్డిపేట్ గ్రామ పంచాయతీలో గల వివిధ కాలనీలలో మంజీరా నీటి సమస్యలపై,అక్రమ కట్టడాల నివారణకు,రోడ్లు, డ్రైనేజీ,ఎలక్ట్రిసిటీ వంటి సమస్యల పరిష్కారానికి అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు అధ్వర్యంలో కిష్టారెడ్డి పేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ పంచాయతీ ఈవో రమేష్ కి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ మెమోరాండంలో పొందుపరచిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశానని తెలిపారు. సమస్యల పరిష్కారం పట్ల తాత్సారం జరిగిన పక్షంలో నిరాహార దీక్షకైనా వెనుకాడబోనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజిరెడ్డి, శ్రీహరి, ఈర్ల భాస్కర్, రాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్,మండల యువమోర్చా అధ్యక్షులు మణికంఠ చారి,మహిళా నాయకురాలు అనూష, శాంతి కుమారి,పంచాయతీ పరిధిలో ఉన్న పలు కాలనీల అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జ్ లు, మండల బూత్ అధ్యక్షులు,బూత్ ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వసతి కల్పించిన ఎమ్మెల్యే



పోలవరం (ప్రశ్న న్యూస్) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ఉచిత పాఠ్య పుస్తకాలకు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా విచ్చేసిన పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో విద్యార్థుల కొరకు హాస్టల్ మధ్యాహన భోజన వసతి కల్పించాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్న కనికరించని ప్రభుత్వ మన్నారు. నూతనం గా ఎన్నికైన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు 10రోజులకే మా పై దృష్టిలో ఉంచి గత వారం ఎల్ టి డి ఏ లో జరిగిన రివ్యూ మీటింగ్ లో సంబంధిత అధికారులకు చెప్పగానే స్పందించి వెంటనే హాస్టల్ కి ఒక రూమ్ ఏర్పాటు చేసి పక్కనే ఉన్న ట్రైబుల్ వెల్ఫేర్ స్కూల్ నందు భోజన వసతి కల్పించారు.దేవుడిలా మా తరుపు నిలబడి విద్యార్థులకు వసతి కల్పించి భవ్యత్ కు పునాదులు వేసినందుకు విద్యార్థుల తరుపున , కాలేజీ లెక్చరర్స్ తరుపున కృతజ్ఞతలు తెలియపరిచారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము మధు టీడీపీ ప్రెసిడెంట్ సుంకల్లి సాయి బీజేపీ అధ్యక్షులు చాట్రతి ప్రసాద్ ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్స్ మీడియా పాల్గొన్నారు.

## పోలవరం దెబ్బతిన్న పంట నష్టాలపై విచారణ



పోలవరం( ప్రశ్న న్యూస్) కొండవాగులు వరదల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టాన్ని ఈనెల 4వ తేదీ లోపు గ్రామస్థాయి కమిటీలు పరిశీలించి వివరాలు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించారు సోమవారం గ్రామంలో సభలు ఏర్పాటు చేసి పంట నష్టం వాటి వివరాలు తెలుపుతున్నారు.

## పోలవరం కాలువలోకి దూసుకెళ్లిన బైక్



పోలవరం (ప్రశ్న న్యూస్) కాలువలోకి బైక్ దూసుకెళ్లిన ఘటన పోలవరం మండలంలో జరిగింది వడ్డీల పేటకు చెందిన ముగ్గురు మత్స్యకారులు పోలవరం నుంచి తహసిల్దార్ కార్యాలయానికి బైక్ పై వెళ్తున్నారు స్థానిక కాలువ వంతెనపై నుంచి వస్తున్న స్కూలు బస్సును తప్పించి క్రమంలో కాలువలో పడిపోయారు ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వెంకట రామకృష్ణ రామకృష్ణను రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు నగిరి సుబ్రహ్మణ్యంను స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు

## ఎన్ఎంసీ వ్యాప్తంగా ఒకే ఆస్తి పన్ను విధానం అమలు చేయాలి

**నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా**





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) తగ్గించిన ఆస్తిపన్నును నిజాంపేట్ కార్పొరేషన్ వ్యాప్తంగా ఒకే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బీజేపీ నాయకులు నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ నిజాంపేట్, ప్రగతినగర్, బాచుపల్లి ప్రాంతాల్లో వేర్వేరుగా ఆస్తిపన్ను విధిస్తున్నారని, కౌన్సిల్‌లో ఆమోదం పొందిన విధంగా మూడు ప్రాంతాలకు మూలధనంపై రూ. 0.12 పైసలు అమలు చేస్తామని కార్పొరేషన్ ప్రకటన ఇవ్వడం జరిగిందని, ఇప్పటికి నాలుగు నెలలు గడిచినా ఈ విధానం అమలు చేయకుండా పాత పద్దతిలోనే బాచుపల్లి ప్రాంతంలో రూ. 0.25 పైసలు ఆస్థి పన్నును వసూలు చేయడంతో ప్రజలపై అధిక భారం పడుతుందని, నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్ ప్రాంతాల్లో ఒకేవిధంగా తగ్గించిన ఆస్తిపన్ను విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. బీజేపీ బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ మన్నెం విజయలక్ష్మి సుబ్బారావు, ఉపాధ్యక్షులు రెపన్ కాశి, బాచుపల్లి ప్రధాన కార్యదర్శులు శివప్రసాద్, అశోక్ నాయక్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ దాసి నాగరాజు, జిల్లా నాయకులు పద్మ ప్రసాద్, సైదులు, ఓబిసి మోర్చా అధ్యక్షులు ఉదయ్ కిరణ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దినేష్, సెక్రటరీ కుమార్ గోదాసి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నారాయణ మూర్తి, సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మందులకు దూరంగా ఉండాలి ఎమ్మెల్యే శ్రీ గణేష్



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)మత్తుపదార్థాలకు ఎల్లవేళల దూరంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దరి చేరనివ్వవద్దని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ విద్యార్థులకు సూచించారు. తిరుమల



గిరిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ నాగరిక సురక్ష అధ్యక్షులు సునీత ఆధ్వర్యంలో శనివారం జరిగిన డ్రగ్స్ పై అవగాహణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా సన్మార్గంలో నడవాలని తెలిపారు. క్రమశిక్షణతో నడుచుకుంటూ చదువుతో పాటు ఆట పాటలలో, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని కోరారు. మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధించే దిశగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ప్రయత్నాన్ని మాత్రం ఆపవద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పించడం కోసం కృత నిశ్చయంతో ఉన్నారని వివరించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ఆయా రంగాల్లో రాణించే విదంగా ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. తిరుమలగిరి ఇన్ స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ దుర్వ్యసనలకు అలవాటుపడి చాలా మంది పిల్లలు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా, గంజాయి లాంటి మత్తుమందుల సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వెల్లడించారు. పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి మండలం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్



బీర్ల ఐలయ్య ని సంప్రదాయం ప్రకారం ఆలయ డైరెక్టర్ మురళి కృష్ణ అర్చకులతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేశారు. స్వామి వారి చిత్రపటం లడ్డు ప్రసాదం ఆలయ డైరెక్టర్ మురళి కృష్ణ అందజేశారు. ఆ తర్వాత ఆంజనేయ స్వామి వారిని, జలనారాయన స్వామివారిని, కళ్యాణ మండపాన్ని, సందర్శించారు. తిరుపతి తరహా లో భువనగిరి స్వర్ణ గిరి ఆలయంలో ఆధ్యాత్మికం ఉట్టిపడేలా ఉందన్నారు.

## అల్లాపూర్ డివిజన్ లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు శనివారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ సబిహ గౌసుద్దీన్ తో పాటు మున్సిపల్, జలమండలి, ఇరిగేషన్



విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర నిర్వహించించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో భాగంగా డివిజన్లోని యూసఫ్ నగర్, సబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్లో పర్యటించి స్థానికులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులను అడిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు సమస్యలతో అల్లడిల్లిపోతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూసఫ్ నగర్, సబ్దార్ నగరాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లడం, రోడ్లు సరిగా లేకపోవడం, సమయానికి త్రాగు నీరు రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ గాంధీ నగర్ లో వర్షాలు వచ్చినప్పుడు డ్రైనేజీలు పొంగి పొర్లడం ఇళ్లలోకి మురుగునీరు వర్షపునీరు వచ్చి చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాజీవ్ గాంధీ నగర్ నుండి మైసమ్మ చెరువుకు అనుసంధానంగా పైప్ లైన్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు.

పైప్ లైన్ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అధికారుల పనులకు స్థానికులు అడ్డుపడరాదని, లింక్ రోడ్ల నిర్మాణం కోసం స్థలం వదిలి పైప్ లైన్ నిర్మాణం పూర్తి చేయాలని మరియు రాజీవ్ గాంధీ నగర్, సబ్దార్ నగర్ లల్లో కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధికారులు లక్ష్మి నారాయణ, ప్రకాష్, రంజిత్, భాస్కర్ మరియు నాయకులు గౌసుద్దీన్, ఐలయ్య, వీరారెడ్డి, దుర్గ, రమేష్ , సంపత్ రెడ్డి , రియాజ్, హమీద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ చివరినాటికి సమస్యలన్నీ పరిష్కరిస్తాను

- సింగరేణి సీఎంఓపి సుజాత - ఏరియా పరిరక్షణ కమిటీతో సీఎంఓపి పోయే చర్చలు - ఎమ్మెల్యే సమక్షంలోనే పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్మిక నేతలు





**బెల్లంపల్లి** సెప్టెంబర్ చివరి నాటికి బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సమస్యలన్ని పరిష్కరిస్తానని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిలో స్థానిక శాసనసభ్యులు గడ్డం వినోద్ సమక్షంలో సీఎంఓపి సుజాతతో బెల్లంపెల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నేతలు చర్చలు జరిపారు. గత రెండు రోజుల క్రితం స్థానిక శాసనసభ్యుడిని ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నేతలు కలిసి సమస్యను విన్నవించడంతో అనంతరం సింగరేణి చైర్మన్ తో మాట్లాడి సమస్యను వివరించడం జరిగింది. దీంతో సింగరేణి చైర్మన్ ఆదేశాలతో సింగరేణి ఏరియా ఆసుపత్రి సందర్శనకు కొత్తగూడెం నుండి సింగరేణి సిఎంఓపి సుజాత వచ్చారు. ఆస్పత్రి సందర్శన విషయం ముందే తెలియడంతో పెద్ద ఎత్తున సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ ట్రేడ్ యూనియన్ నాయకులు తరలివచ్చారు.. అనంతరం సింగరేణి ఆసుపత్రి సూపర్డెంట్ కార్యాలయంలో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో ప్రధానంగా ఆసుపత్రి ఓపిలు తక్కువ చూపిస్తూ ఆస్పత్రిని ఇక్కడ నుండి ఎత్తివేసే కుట్రలకు సింగరేణి యాజమాన్యం వ్యూహాత్మకంగా ముందుకెళ్తోందని పరిరక్షణ కమిటీ నేతలు సీఎంఓపీకు తెల్చిచెప్పారు. ముఖ్యంగా ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లను, ఇతర సిబ్బందిని త్వరితగతిన నియమించాలని విన్నవించడంతో సాధ్యమైనంత త్వరలోనే నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నేతలతో సి ఎం ఓ ఏ చర్చల సందర్భంగా ఇతర సింగరేణి అధికారులు కలుగజేసుకోవడంతో పరిరక్షణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కలగజేసుకున్న సీఎంఓపి అందరికీ సర్ది చెప్పారు. మొత్తం మీద చర్చలు ప్రశాంత వాతావరణంలో సక్సెస్ అయ్యాయని ఏరియా ఆస్పత్రి పరిరక్షణ కమిటీ నేతలు చెప్పారు. అనంతరం పరిరక్షణ కమిటీ నాయకులు సీఎంఓపి ను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకులు ఏఐటీయూసీ నుండి చిప్ప నరసయ్య, దాగం మల్లేష్, రత్నం ఐలయ్య, ఐఎన్టీయూసీ నుండి సిద్ధంశెట్టి రాజమౌళి, గెల్లి జయరాం యాదవ్, కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు,హెచ్ఎంఎస్ నుండి ఎండి ఓజియార్, టి ఎన్ టి యు సి నాయకులు, పరిరక్షణ కమిటీ కన్వీనర్ టీ మణి రామ్ సింగ్, ఇఫ్టు నుండి ఎండి చాంద్ పాషా, ఎస్ మల్లేష్, ఎస్ జి కె ఎస్ నుండి అంబాల మహేందర్, ఏన్నం శంకర్, ఏఐఎఫ్ టియు నుండి ఎం పోచమల్లు, టీయుసిఐ గోగర్ల శంకర్, సిఐటియు నుండి వెంకటస్వామి, రమణ, టి ఎస్ యు ఎస్ నుండి టీ జైపాల్ సింగ్ లు చర్చల్లో పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి చేప

- కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ ట్రాప్



**పెద్దపల్లి** అవినీతి రెవెన్యూ అధికారులను ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్న సంఘటన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే మందమర్రికి చెందిన కాడం తిరుపతి నుండి కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహిద్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు దాసరి విష్ణు, డ్రైవర్ అంజాద్ లు పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ని పందిళ్ళ గ్రామ శివారులోని సర్వే నంబర్ 645/అ లో 28 గుంటల భూమి కాడం మల్లయ్య పేరిట అన్ని ధ్రువపత్రాలు ఉన్నా కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడడంతో వివాదం నెలకొంది. పెండింగ్ మోటేషన్ కోసం ఎన్నోసార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ మల్లయ్య కుమారుడు తిరుపతి తిరిగినా రెవెన్యూ అధికారులు స్పందించకపో వడంతో జిల్లా అధికారులను కలవగా గత నెల 23న మోటేషన్ పూర్తయింది. గతంలో పలుమార్లు వీఆర్ఏ మల్లేశం కుమారుడు విష్ణు కు ఫోన్ పే ద్వారా 15 వేల రూపాయలను తీసుకున్నారని, మరికొంత నగదు కావాలని తిరుపతిని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేయగా ఏసీబీ అధికారులను సంప్రదించారని తెలిపారు. ఈ మేరకు శనివారం తిరుపతి నుండి నగదు తీసుకుంటుండగా తాసిల్దార్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు విష్ణు, డ్రైవర్ అంజాద్ లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తనిఖీల్లో ఏసీబీ డిఎస్పి రమణమూర్తి, సిఐ కృష్ణకుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కోహెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా కలకొండ రవీందర్ రెడ్డి



**కోహెడ** కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా కలకొండ రవీందర్ రెడ్డి, బాధ్యతలు స్వీకరించారు, ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా కరీంనగర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసిన కలకొండ రవీందర్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు .ఇంతకుముందు పనిచేసిన ప్రిన్సిపాల్ ,గుర్రం రవీందర్ రెడ్డి పెద్దపల్లి బాలుర కళాశాలకు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ నుకళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# ఏపీలో ఇసుక తవ్వకాలు

- జేపీ వెంచర్స్కు సుప్రీంలో షాక్..

**విజయవాడ** ఏపీలో ఇసుకను అక్రమంగా తవ్వేసిన కేసులో జేపీ వెంచర్స్కు సుప్రీంకోర్టులో బిగ్షాక్ తగిలింది. ఈ కేసులో నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఎన్జీటీ, రూ. 18 కోట్లు విధించడంపై జేపీ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ రూ. 18 కోట్ల జరిమానా నుంచి విముక్తి కల్పించాలన్న అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ అంశంపై తాజా నివేదికలతో ఏపీ ప్రభుత్వం, కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అఫిడవిట్లు దాఖలు చేశాయి. ఇప్పటికే ఎనిమిది జిల్లాల్లో తనిఖీలు జరిపామని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అఫిడవిట్లో పేర్కొంది. తనిఖీల్లో తేలిన విషయాలన్నీ కోర్టు ముందు ఉంచామని అదనపు సొలిసిటర్ జనరల్ తెలిపారు.వరదల కారణంగా అక్రమ ఇసుక తవ్వకాల అనవాళ్లు కొట్టుకుపోయాయనీ, వాటిని తేల్చడానికి శాస్త్రీయ పద్ధతుల్లో విచారణ చేపట్టాలని భావిస్తున్నామని ఏపీ ప్రభుత్వం తెలిపింది. శాస్త్రీయ అధ్యయనానికి కొన్ని సంస్థలను సంప్రదించామని, అన్నీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించడానికి మూడు నెలల గడువు కావాలని ఏపీ ప్రభుత్వం కోరింది. ఇసుక తవ్వకాల వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన జేపీ వెంచర్స్ను వదిలిపెట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అక్రమ తవ్వకాలకు బాధ్యులైన ఏపీ ఎండీసీ మాజీ ఎండీ వెంకటరెడ్డిని సస్పెండ్ చేసిన విషయాన్ని ఏపీ ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. తదుపరి విచారణను ఆగస్టు 31కి వాయిదా వేసిన ధర్మాసనం.. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్లను క్షుణ్ణంగా పరిశీలించి ఏమి చేయాలన్నది ఆదేశిస్తామని తెలిపింది.

# మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఎట్టకేలకు అరెస్ట్

**గన్నవరం** తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు. గత కొన్ని రోజులుగా ఆయన కోసం గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే వల్లభనేని వంశీ అమెరికా పారిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా వల్లభనేని వంశీని గన్నవరంలోని ఆయన నివాసంలోనే అరెస్ట్ చేశారు. అనంతరం వంశీని గన్నవరం పోలీస్ స్టేషన్కు తరలించారు.

హైదరాబాద్ నుంచి గన్నవరం వస్తుండగా వల్లభనేని వంశీ కారును వెంబడించిన పోలీసులు. ఆయన ఇంటికి సమీపంలోకి రాగానే అరెస్ట్ చేశారు. ఇక తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరంగా సాగిస్తున్నారు. అయితే వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు హైదరాబాద్లో ఉన్నట్లు తెలియడంతో రంగంలోకి దిగిన ఏపీ పోలీసులు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేప్టటారు. టీడీపీ ఆఫీస్పై దాడి ఘటనలో వల్లభనేని వంశీ అనుచరుడిది కీలక పాత్రగా ఇప్పటికే పోలీసులు గుర్తించారు. గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీని పోలీసులు 71వ నిందితుడిగా పేర్కొన్నారు.

ఇక ఇప్పటికే ఈ కేసులో 18 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడిలో వల్లభనేని వంశీ ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ప్రోద్బలంతోనే వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించాయనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కేసుపై ప్రత్యేక దృష్టి సారించింది.

# రాజకీయ ఓట్ల చదరంగంలో భాగమే ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్

- మాల మహానాడు గంగాధర మండల ఉపాధ్యక్షులు తాళ్ల కిషన్

**చొప్పదండి** ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తీర్పుపై కరీంనగర్ జిల్లా గంగాధర మండల మాల మహానాడు ఉపాధ్యక్షులు తాళ్ల కిషన్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.ఐక్యమత్యంతో ఉన్న జాతిని విడదీయాలని సరికాదని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసులుగా మరో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈరోజు వర్గీకరణ రేపు రిజర్వేషన్ రద్దు చేసిన ఆశ్చర్యం లేదు అని అన్నారు ఈరోజు దళితులకు చీకటి రోజుఅని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ను పదే పదే ముందుకు తీసుకువచ్చి అన్నదమ్ముల లాంటి మాల మాదిగల మధ్యలో చిచ్చు పెట్టడం సరికాదు అని అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నం విరమించుకోవాలి అని అన్నారు.ఎక్కడ దళితులు కలిసి ఉంటే రాజ్యాధికారం వారి సొంతమవుతుందని స్వార్థంతో దళితులను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు తెలుగు రాష్ట్రాలలోని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నం విరమించు కోవాలని డిమాండ్ చేసారు. ఇది కేవలం దళితులను విభజించి పాలించే రాజకీయ ఓటు వ్యాపార చదరంగంలో భాగంగా జరుగుతున్న కుట్ర అని అన్నారు. ఐక్యమత్యంతో ఉన్న జాతిని విడదీయాలని నిర్ణయం తీసుకోవడం సరి కాదు అని అన్నారు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ యావత్ దళిత సంఘాలు ధర్మం కోసం పోరాటం చేసి మాల మహానాడు సంఘాలు,మాల సంక్షేమ సంఘాలు, మాల ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు మాల రాజకీయ నాయకులు బయటికి వచ్చి ఒకే వేదికపై ఐకమత్యంతో, ముక్తకంఠంతో ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ పోరాడే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ వర్గీకరణ వెంటనే ఆపకపోతే రాష్ట్రము లో ఉన్న మాలలు అందరూ ఢిల్లీలో నిరాహార దీక్షలు చేపడుతారు అని హెచ్చంచారు.

# 60 ఏళ్ల వయస్సులో అఘాయిత్యం

**అనంతపురం :** అతనో పాఠశాలకు కరస్పాండెంట్.. వయస్సు 60 ఏళ్లు పైనే ఉంటుంది. పిల్లలకు స్కూల్లో కష్టనష్టాలు తీర్చి.. వారికి మంచి విద్యను అందిస్తూ.. వారి బంగారు భవితకు బాటలు వేయాల్సిన వ్యక్తి.. ఉన్మాదిలా ప్రవర్తించాడు. నాలుగో తరగతి విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన అనంతపురంలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన మహిళ.. విబేధాలతో భర్త నుంచి విడిపోయి.. ఇద్దరు కుమార్తెలతో అనంతపురం వచ్చి.. జీవనం సాగిస్తోంది. రెండో కూతుర్ని ఇటీవల టౌన్లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో చేర్పించింది. స్కూల్ హాస్టల్లో ఉంటూ.. బాలిక చదువుకుంటోంది. బుధవారం మధ్యాహ్నం.. అన్నం తిన్నాక ప్లేట్ పై ఫ్లోర్లో ఉన్న గదిలో పెట్టేందుకు వెళ్లింది. ఆ సమయంలో బాలిక ఒంటరిగా ఉండటాన్ని గమనించిన.. స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు గౌడ్ బాలికను బలవంతంగా తన రూమ్లోకి తీసుకెళ్లి.. లైంగిక దాడి చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే.. చంపుతానని బెదిరించాడు.గురువారం రాత్రి.. బాలిక తల్లికి ఫోన్ చేసి ఒంట్లో నలతగా ఉందని చెప్పింది. శుక్రవారం తెలిసినవాళ్లతో కలిసి స్కూల్కి వెళ్లిన తల్లికి తనపై జరిగిన అఘాయిత్యం గురించి చెప్పి బావురుమంది. దీంతో వారు రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు.. పోలీసులు పోక్సో కేసు పెట్టి నిందితుడ్ని రిమాండ్కు పంపారు. నిందితుడు మరో బాలికపై కూడా వేధింపులకు పాల్పడినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది.

# విషాదం తర్వాత విషాదం

**నల్గొండ :** తీవ్ర విషాదం వెంటే అనుకోని ప్రమాదం జరిగిన ఘటన ఇది. చెట్టుపై ఉరేసుకున్న ఓ వ్యక్తి మృతదేహాన్ని కిందకు దించేందుకు మరో వ్యక్తి చెట్టు ఎక్కుతుండగా ఆ మృతదేహం అతనిపై పడి తీవ్ర గాయాలపాలైన ఘటన సూర్యాపేట జిల్లాలో శుక్రవారం జరిగింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన దేశగాని వెంకటేశం (75) రోజూ మాదిరిగానే కల్లు తీయడానికి ఉదయం గ్రామ శివారులోని తాటి చెట్టు ఎక్కాడు. అనంతరం చెట్టుపై ఉరేసుకుని మృతి చెందాడు. చెట్టుపై మృతదేహాన్ని చూసిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని కిందకు దించేందుకు యత్నించారు. అదే గ్రామానికి చెందిన నాగార్జున అనే వ్యక్తి మృతదేహాన్ని కిందకు దించేందుకు సిద్ధమై చెట్టు ఎక్కుతుండగా.. అకస్మాత్తుగా ఆ మృతదేహం నాగార్జునపై పడింది. దీంతో అతను కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు అతన్ని కోదాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కాగా, తన భార్య మానసిక స్థితి బాగాలేకపోవడంతో పాటు కుటుంబ, ఆర్థిక సమస్యలతోనే వెంకటేశం ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి బంధువు నరేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 6 నెలల్లో రూ. 670 కోట్లు

**తిరుమల :** తిరుమలేశుడి ఆదాయం అంతకంతకు పెరుగుతోంది. ఈ ఏడాది మొదటి 6 నెలల్లో రూ. 670 కోట్లకు చేరిన తిరుమల వెంకన్న ఆదాయం జూలై నెలలో మరో రూ 125.35 కోట్లు జమైంది. ఈ మధ్యకాలంలో ఘననీయంగా పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్టుగానే హుండీ ఆదాయం కూడా రికార్డులు బద్దలు కొడుతోంది. వెంకన్నకు కానుకలు సమర్పించే భక్తకోటి తిరుమలేశుడి ఆస్తుల విలువను కూడా అమాంతంగా పెంచుతోంది. వెలకట్టలేని బంగారు ఆభరణాలు వెంకన్న సొంతం కాగా ఈ ఏడాది మొదటి 6 నెలల హుండీ ఆదాయం రూ. 670.21 కోట్లుగా శ్రీవారి ఖాతాకు జమైంది. జనవరిలో రూ 116.46 కోట్లు, ఫిబ్రవరిలో రూ 111.71 కోట్లు, మార్చి నెలలో రూ 118.49 కోట్లు, ఏప్రిల్ నెలలో రూ 101. 63 కోట్లు, మే నెలలో రూ 108.28 కోట్లు, జూన్ నెలలో రూ 113.64 కోట్లు హుండీ కానుకలుగా శ్రీవారి ఆదాయం ఖాతాకు చేరింది. ఇక జులై మాసంలో శ్రీవారికి మరో రూ.125.35 కోట్ల హుండీ ఆదాయం దక్కింది.ఈ ఏడాది ముగిసిన ఏడు మాసాల్లో అత్యధిక హుండీ ఆదాయం జులై మాసంలోనే లభించడం విశేషం. 2022 మార్చి నెల నుంచి వరుసగా గత 29 మాసాలుగా శ్రీవారి హుండీ ఆదాయం రూ.100 కోట్లకు పైగానే ఉంటోంది. కొన్ని మాసాల్లో రూ.125 కోట్లకు పైగా హుండీ ఆదాయం వచ్చింది. ఇప్పుడు జులై మాసంలోనూ హుండీ ఆదాయం రూ.125 కోట్లకు పైగా వచ్చింది.

# మంథని మున్సిపల్ సాధారణ సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం



మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మున్సిపల్ సమావేశం మందిరంలో నిర్వహించారు. సమావేశంలో పాలక మండల సభ్యులు పాల్గొని పలు అంశాలకు సంబంధించి తీర్మానాలు చేసి ఆమోదం తెలియజేశారు ఈ వర్షా కాలం దృశ్య ఆగస్టు-2024 నెలకు గాను సానిటేషన్ నిర్వహణ కొరకు ప్రైవేట్ లేబర్స్ ను ఎంగేజ్ చేసుకోవడం గురించి తీర్మానించారు. వీధి కుక్కల నివారణ మరియు రేబీస్ వ్యాధి



నుండి రక్షణలో భాగంగా సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు, రేబీస్ వ్యాక్సిన్ చేపించుట గురించి, ఓపెన్ జిమ్ వద్ద పిల్లలు ఆడుకోవడం కొరకు పార్కును ఏర్పాటు చేయుటకు,మొదలగు అవసరమగు అంశాలను పాలకవర్గ సభ్యులతో చర్చించి ఆమోదం తీసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛధనం - పచ్చదనం అవగాహన కార్యక్రమము వార్డ్ ఆఫీసర్, మెప్మా ఆర్పిస్, ఆశ వర్కర్, అంగన్వాడి టీచర్స్ లతో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ అధ్యక్షతన కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి గారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య , వార్డు కౌన్సిలర్లు గుండా విజయ లక్ష్మి - పాపారావు, అరేపల్లి కుమార్, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర - శంకర్,గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టే పద్మ - రమేష్, చొప్పకట్ల హనుమంతరావు,వి.కే రవి, వేముల లక్ష్మి - సమ్మయ్య లు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ దాడి




**సిద్దిపేట** సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో ఒక ఇంటిలో కొంతమంది కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేసి 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 15,580 రూపాయలు, 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు షెడమ్ శ్రీధర్ రెడ్డి, గాదగోని వెంకటేష్, కడతల మైసారెడ్డి, పల్లె సురేందర్ గౌడ్, అల్లాడి విశ్వనాథం, తడకమడ్ల గంగా ప్రసాద్, కెమ్మసారం మహేష్ ,పుల్లూరి రామాచారి, బత్తుల వెంకట్ రెడ్డి, కట్కూరి శ్రీనివాస్, ముక్కిస రాజిరెడ్డి, అందరూ సం సిద్దిపేట పట్టణం శ్రీనగర్ కాలనీ, టెలికం నగర్, భారత్ నగర్, హరిప్రియ నగర్ కు చెందిన వారు

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ. గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి

తెలిపారు. ఓ దశలో భారత ఆహార భద్రత విషయంలో ప్రపంచం ఆందోళన చెందినదని, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహారభద్రత, పౌష్టికార భద్రతకు సంబంధించిన సమస్యలకు పరిష్కారాలు ఇస్తోందని మోదీ చెప్పారు. రైతు ఆర్థికవేత్తలకు సదస్సుకు 70 దేశాలకు చెందిన వెయ్యి మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆగస్టు రెండ నుంచి ఏడవ తేదీ వరకు ఈ సదస్సు జరగనున్నది. గడిచిన పదేళ్లలో విభిన్న వాతావరణాన్ని తట్టుకునే 1900 రకాల పంట వెరైటీలను భారత్ అభివృద్ధి చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. కెమికల్ ఫ్రీ నేచురల్ ఫార్మింగ్‌ను ఇండియా ప్రమోట్ చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణలో కొత్త రెవెన్యూ చట్టం

చేశారు. దేశంలో ఉన్న 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలని క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో ఉన్న మంచిని తీసుకొని ఒక కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకు రాబోతున్నట్టు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా కాకుండా ప్రజాభిప్రాయాలతో మంచి చట్టాన్ని తీసుకురాబోతున్నామని పొంగులేటి తెలిపారు. ఆ చట్టానికి సంబంధించిన అన్ని వివరాలు పబ్లిక్ డోమైన్‌లో పెట్టనున్నట్టు వివరించారు. కవులు, కళాకారులతో పాటు గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్క రైతు సూచనలు తీసుకుని వాటిలో నుంచి మంచిని తీసుకొని పకడ్బందీ రెవెన్యూ చట్టాన్ని తయారు చేయబోతున్నట్టు పేర్కొన్నారు. ఇక నుంచి రైతులు ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలాగా తిరగకుండా పేదోడి ప్రభుత్వం మంచి చట్టాన్ని ప్రవేశపెట్టనుందని మంత్రి తెలిపారు. అయితే.. గత ప్రభుత్వం ఓడిపోవడానికి ప్రధాన కారణం ధరణి అన్న సంగతి ఈరోజుకి కూడా ఆ పార్టీ వాళ్లు తెలుసుకోలేకపోవటం దురదృష్టకరమని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ధరణిని తీసుకెళ్లి బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికలకు ముందే చెప్పామని తెలిపారు. ధరణి వల్ల కోటి మంది ఆనందంగా ఉన్నారని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతలు సొంత డబ్బా కొట్టుకున్నారని పొంగులేటి విమర్శించారు.

## బొత్సకు ప్రత్యర్థిగా బలమైన అభ్యర్థి

ఫైనల్ చేసే అవకాశం ఉంది. బొత్సను అభ్యర్థిగా వైసీపీ చేయడంతో తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర నేతలు విశాఖలో సమాలోచనలు చేశారు. పార్టీ అభ్యర్థిగా ఎవరైతే బాగుంటుందో చర్చించారు. పలువురు పేర్లను హైకమాండ్‌కు పంపనున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ తరపున వంశీ కృష్ణ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి సంపూర్ణమైన మెజార్టీ ఉంది. అందుకే గతంలో టీడీపీ పోటీ పెట్టలేదు . కానీ ఇప్పుడు రాజకీయాలు మారిపోయాయి. వైసీపీ ద్వితీయ శ్రేణి క్యాడర్ అంతా పక్క చూపులు చూస్తోంది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు అయిన స్థానిక సంస్థల ప్రతినిధులు కూడా పార్టీ మారిపోతున్నారు. ఎన్నికలకు ముందు కొంత మంది ఎన్నికల తర్వాత కొంత మంది పార్టీ మారిపోయారు. దీంతో వైసీపీ బలం ఎంత అన్నది స్పష్టత లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వైసీపీ నేతలు కూడా సైలెంట్ అయిపోయారు. ఈ కారణంగా విశాఖ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ గెలుపొందడం అంత తేలిక కాదని భావిస్తున్నారు.అధికార పార్టీగా ఉన్న టీడీపీకి అడ్వాంటేజ్ ఉంటుందని తెలియడంతో జగన్ వ్యూహాత్మకంగా అత్యంత సీనియర్ నేత అయిన బొత్సకు సీటిచ్చారని అంటున్నారు. బొత్స కుటుంబం ఉత్తరాంధ్రలో కీలక రాజకీయ కుటుంబం. అయితే గత ఎన్నికల్లో ఆయన కుటుంబం మొత్తం ఓడిపోయింది. విశాఖ లోక్ సభకు పోటీ చేసిన బొత్స సతీమణి దాదాపుగా ఐదు లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయారు. బొత్స సత్యనారాయణ చీపురుపల్లి నుంచి ఆయన సోదరుడు బొత్స అప్పలనర్సయ్య గజపతి నగరం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తొలి సారిగా ఆయన ఇంట్లో ప్రజాప్రతినిధులు లేకుండా పోయారు. ఘోరమైన ఓటముల తర్వాత ఇప్పుడు మరోసారి బొత్సకు పోటీ చేసే అవకాశం వచ్చింది. రెండు నెలల్లోనే ఆయనకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం రావడంతో తన చాణక్యంతో గెలిచి ఆయన ప్రజాప్రతినిధి అవుతారని వైసీపీ ఆశలు పెట్టుకుంది. అయితే కూటమినేతలు మాత్రం వైసీపీ ఓటర్లు ఆ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని తమ పార్టీకే ఓటు వేస్తారని నమ్మకంతో ఉన్నారు. అందుకే బలమైన అభ్యర్థిని బరిలోకి దించాలనుకుంటున్నారు. వైసీపీ నేతలు ఇప్పటికే తమ ఓటర్లను క్యాంపులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

## రాహుల్‌జీ హైదరాబాద్ రండి

డిమాండ్ చేశారు. ఎక్స్‌లో ఆయనపై విమర్శలు చేశారు. ఏడాదిలో రెండు లక్షలు ఇస్తామన్న హామీ ఎటు పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నేలలు దాటిందని ఇంత వరకు ఉద్యోగాలు ఇచ్చింది లేదని ఆరోపించారు. ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో చెప్పకుండా జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు వచ్చినట్టుగా ఇప్పుడు కూడా ఓసారి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ రావాలని రాహుల్‌ను ఆహ్వానించారు కేటీఆర్. అక్కడ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న యువతతో మాట్లాడి ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల టైంలో యువకులతో వచ్చిమాట్లాడిన వీడియోను తన ఎక్స్ లో షేర్ చేశారు. తమకు పోరాటం మాకు కొత్త కాదన్నారు కేటీఆర్. రాత్రి అరెస్టు చేసి విడిచి పెట్టడంపై స్పందిస్తూ ఏడాదిలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని నమ్మించిన రాహుల్ గాంధీపై అవసరమైతే ఢిల్లీలో పోరాటం చేస్తామని ఎక్స్‌లో తెలిపారు. బూతులు తిట్టినా, అవమానించినా ప్రశ్నిస్తూనే ఉంటాం, నిలదీస్తూనే ఉంటామని తెలిపారు.

## ప్రతి ఒక్క వినతికి పరిష్కారం

వ్యవస్థలన్నీ గాడిలో పెడతామని భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా రెవెన్యూ శాఖ ను ప్రక్షాళన చేస్తామన్నారు. వినతులు ఎక్కువ తీసుకోవటంతో పాటు ఎక్కువ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పెట్టుకున్నానని ప్రతీ ఒక్కరి సమస్యా సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.

### టైమ్ ఫ్రేమ్ పెట్టి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం

వచ్చిన వినతులన్నీ శాఖల వారీగా విభజించి నిర్థిష్ట కాలపరిమితి లోపు వాటి పరిష్కారమయ్యేలా కార్యాచరణ రూపొందించుకున్నామని.. ఉద్యోగులు కూడా పెద్ద ఎత్తున సమస్యలతో వస్తున్నారన్నారు. కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఇలా వేటికవి విభజించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు దూర ప్రయాణాలు చేసి అమరావతి వరకూ రాకుండా జిల్లాల వారీగా మంత్రులు, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు వినతులు తీసుకునేలా యంత్రాంగం రూపొందిస్తున్నామని ప్రకటించారు. జిల్లాల్లో తన పర్యటనల సందర్భంగా ఎవ్వరూ ఇబ్బంది పడకుండా పోలీసు వ్యవస్థలోనూ మార్పులు తెస్తామని చంద్రబాబు ప్రకటించారు. పోలీసు వ్యవస్థ సంయమనం పాటిస్తూ ప్రజా పోలీసింగ్ చేసే వ్యవస్థ గా మారుస్తామని స్పష్టం చేశారు. వర్షాలు పడి ప్రాజెక్టులు కూడా నిండటంతో రైతులు సంతోషం గా ఉన్నారు. శాఖల వారీ సమీక్షలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు.

## ఎల్ఆర్ఎస్ మూడు నెలలోనే పూర్తి

మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. కాగా, గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది.

అప్పట్లో 25.70 లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో 1.35లక్షలు లెక్కన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మూడు నెలల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి అర్హమైన వాటిని క్రమబద్ధీకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఆగస్టు మొదటి వారం నుంచే ఈ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి మార్గదర్శకాలను జారీచేశారు. ప్లాట్ల అప్లికేషన్లను మూడు దశల్లో, లేఅవుట్ల దరఖాస్తులను నాలుగు దశల్లో పరిశీలించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అనంతరం వాటిలో అర్హమైన వాటిని నిర్ణీత ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరించడం జరుగుతుంది.

## తెలంగాణలో 8 మంది ఐఏఎస్‌లను బదిలీ

అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు.

ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## అసెంబ్లీ సమావేశాలపై కాటిపల్లి అసహనం

ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్ ప్రోగ్రాం ఏ విధంగా చేపడతారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర కేడర్‌ను తెలంగాణలో కనబడనివ్వబోమని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు సగం మంది ఆంధ్రా అధికారులతోనే మంత్రుల పేషీలు నింపేశారని విమర్శించారు. అసెంబ్లీలో సీఎం, మంత్రులు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతుంటే ప్రధాన అంశాలపై ఎలా స్పష్టత వస్తుందని కాటిపల్లి నిలదీశారు. పదవి విరమణ చేసిన వారిని ప్రధాన బాధ్యతల్లో నియమించుకుంటే వారికి వృత్తి పట్ల ఏం భయం ఉంటుందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో ఏం చర్చించారో ప్రజలకు వివరించాలని కాటిపల్లి డిమాండ్ చేశారు. తెలంగాణ విధ్వంసం, పునర్నిర్మాణం అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందంటూ మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే డబ్బులు హైదరాబాద్‌లోనే ఖర్చు చేస్తున్నారా అని కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. కేంద్ర నిధులతోనే వీధుల్లో సీసీ రోడ్లు వేస్తున్నారని కాటిపల్లి గుర్తుచేశారు. కేంద్ర ప్రాజెక్టులు కళ్ల ముందు కనిపిస్తుంటే నిధులు ఇవ్వలేదని ఎలా అంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆయా పార్టీల ఎమ్మెల్యేలను సభలో ముఖ్య నేతలే దారిలో పెట్టాలన్నారు. నిరుద్యోగం, పేపర్ లీకేజీ, రోడ్ల ధ్వంసానికి గత కేసీఆర్ ప్రభుత్వమే కారణమన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించిన కాటిపల్లి ఆయన భాషను మార్చుకోవాలని హితవు పలికారు. అమరుల శవాలపై పేలాలు ఏరుకోవడం మానుకోవాలన్నారు. అమరవీరుల పేరుతో కాలయాపన చేయడం తప్ప తెలంగాణకు బీఆర్ఎస్ నేతలు ఏం చేశారని నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కలవరని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి వద్దకు వెళ్లి కలిస్తే కిరీటం కిందపడుతుందా అంటూ నిలదీశారు. ముచ్చర్లను నాలుగో నగరంగా ప్రకటించడం ద్వారా ఏ సంకేతాలు ఇస్తున్నారని కాటిపల్లి విమర్శించారు. దానం నాగేందర్ అసెంబ్లీలో మాట్లాడిన మాటలు దారుణమని మంత్రులు చోద్యం చూశారే తప్ప ఎవరూ ఖండించలేదని మండిపడ్డారు. 80 వేల పుస్తకాలు చదివానని కేసీఆర్ చెబితే రేవంత్ రెడ్డి 80 వేల అబద్ధాలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డికి కాటిపల్లి చురకలంటించారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డులు

రూ.2 లక్షల లోపు రుణమాఫీ కూడా చేస్తామన్నారు. తెలంగాణలో రెప్పపాటు సమయం కూడా కరెంట్ పోకుండా ఇవ్వాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గతంలో ట్రిప్ అయితే కరెంట్ ఇచ్చేవాళ్లు కాదని తమ ప్రభుత్వంలో అర్ధరాత్రి ఫిర్యాదు వచ్చినా వెళ్లి కరెంట్ ఇచ్చేవిధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రకృతి వైపరీత్యం, లైన్ మెయింటెనెన్స్ సమయంలో తప్ప కరెంట్ పోవడం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కరెంట్ పోయినా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ వాడకం పెరిగినప్పటికీ సమస్య లేకుండా ఇస్తున్నామన్నారు. తెలంగాణలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. మధిర నియోజకవర్గంలో కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడీలో 3వ తరగతి వరకు ఏర్పాటు చేసి, నాలుగో తరగతికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు పంపించే ఏర్పాటుకు నాంది పలికామన్నారు. మధిర నియోజకవర్గంలోని మహిళలను పాడి పరిశ్రమలో వాటాదారులుగా చేసి వారిని పారిశ్రామికవేత్తలుగా చేయడానికి 2014కు ముందే ఇందిరమ్మ డెయిరీని ప్రవేశపెట్టామని తెలిపారు. నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు గేదెలు ఇచ్చి వారిని పరిశ్రమలో వాటాదారులుగా చేస్తామన్నారు. ఆర్థికమంత్రిగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్‌ను ప్రవేశపెట్టానని తెలిపారు.

## ప్రముఖ నాట్యకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో శనివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. గత ఏడు నెలలుగా ఐసీయూలో చికిత్స పొందుతున్న ఆమె శనివారం చనిపోయినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మదనపల్లెలో 1940 డిసెంబర్ 20వ తేదీన యామినీ కృష్ణమూర్తి జన్మించారు. పౌర్ణమి రోజు జన్మించడంతో ఆమెకు యామినీ పూర్ణ తిలక అనే పేరును ఆమె తాతగారు నామకరణం చేశారు. ఐదేళ్ల వయసులోనే చెన్నైలోని కళాక్షేత్ర స్కూల్ ఆఫ్ డ్యాన్స్‌లో ప్రముఖ డ్యాన్సర్ రుక్మిణీ దేవి అరుండేల్ ఆధ్వర్యంలో భరతనాట్యం నేర్చుకున్నారు. 1956లో తొలి ప్రదర్శన ఇచ్చిన యామినీ కృష్ణమూర్తి కాంచీపురం ఎల్లప్ప పిళ్లై, తంజావురు కిట్టప్ప పిళ్లై వద్ద భరత నాట్యానికి మెరుగులు దిద్దుకున్నారు. 21 ఏళ్ల వయసు ఉన్నప్పుడ మద్రాసులోని వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి దగ్గర యామినీ కూచిపూడి నేర్చుకున్నారు. ఆ తర్వాత పంకజ్ చరణ్ దాస్, కేలుచరణ్ మోహపాత్ర వంటి వారి వద్ద ఒడిస్సీ నేర్చుకున్నారు. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీలతో పాటుగా కర్ణాటక గానం, వీణలో శిక్షణ పొందారు.శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందిన ఆమె టీటీడీ ఆస్థాన నర్తకిగానూ సేవలందించారు.తన నృత్యంతో భారతదేశ కీర్తిని ఖండాంతరాలకు చాటిన ఆమెకు ప్రభుత్వం అనేక అవార్డులతో సత్కరించింది. 28 ఏళ్ల వయసున్నప్పుడు 1968లో యామినీ కృష్ణమూర్తి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. 2001లో కేంద్ర ప్రభుత్వం యామినీ కృష్ణమూర్తిని పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. 2016లో పద్మవిభూషణ్ పురస్కారం ఆమెను వరించింది 1977లో సంగీత్ నాటక్ అకాడమీ అవార్డును కూడా యామినీ కృష్ణమూర్తి అందుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్ స్థాపించి యువతకు భరత నాట్యం, కూచిపూడిలో శిక్షణ అందిస్తున్నారు. నాట్యానికి అందం, గ్లామర్, శక్తిని యామినీ కృష్ణమూర్తి తీసుకువచ్చారని ఆమె శిష్యులు చెప్తుంటారు. మరోవైపు యామినీ కృష్ణమూర్తి మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ సహా పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. కళారంగంలో ఆమె లేని లోటు తీర్చలేనిదని అభిప్రాయపడ్డారు.

## రైతులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

**- మంత్రి శ్రీధర్ బాబుకి సుందిల్ల గ్రామ రైతన్నల పాలభిషేకం**

**- రైతుల పక్షాన నిలిచిన అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు**

**- తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు**

**కమాన్ పూర్** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు,రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు సుందిళ్ల గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు,పేరాల మహేశ్వర రావు మాట్లాడుతూ సర్వేనెంబర్ 390 లో ఉన్న రైతులు భూమిని నమ్ముకున్నటువంటి రైతులు ఎలాంటి నష్టపరిహారం అందక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో అనేక విధాలుగా సర్వేనెంబర్ 390 లో గల రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని పలు దఫాలుగా ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును రైతులు వేడుకోగా వాళ్ల బాధల్ని అర్థం చేసుకున్నటువంటి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి సర్వే నంబర్ 390 కి సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించలేక పోగ పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు.ఒకరి భూమిలో మరొకరికి భూమి రాసి గొడవలు సృష్టించిందని అలాగే రైతుకు ఉన్న భూమిని కుదిస్తూ స్థానికేతరులకు రాసుకున్నారని అన్నారు.

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీలకు కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందల రూపాయల కే గ్యాస్ సిలిండర్,తాజాగా రైతును అప్పుల ఉబిల్లోనుండి కాపాడుతూ మొదటి దఫా లక్ష్య రూపాయలు,రెండో దఫా లక్షన్నర రూపాయల రుణ మాఫీ చేస్తూ ఏ రాష్ట్రం చేయని సాహసం చేసి రైతుల పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని తాజాగా నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ కల్పనే ద్యేయంగా జాబ్ క్యాలండర్ విడుదల చేసిందని అన్నారు.రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర మాట్లాడుతూగత బి అర్ ఎస్ ప్రభుత్వంలో భూములు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదని గత బి అర్ నాయకుడు నేనే రాజు నేనే మంత్రి అన్న చందంగా ఇంట్లో కూర్చొని నకిలీ పత్రాలు తయారు చేసి రైతులను సింగరేణి యాజమాన్యం మరియు ప్రభుత్వ అధికారులు ను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను మభ్య పెడుతూ వచ్చాడని అన్నారు.రైతులు మాట్లాడుతూగత ప్రభుత్వంలో భూమి ఆధారంగా బ్రతికిన మాకు అన్యాయం జరిగిందనీ మాకు ఉన్న భూముల్లో వేరే వ్యక్తులకు రాశారని ఇదేంటి అని అడిగితే కేసులు పెడతామని, ఇంటి ముందర చావు డప్పు కొట్టిస్తానని,డబ్బులు రావని నన్ను కాదని ఎవరి దగ్గరికి పోయిన రానివ్వను అని భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు.పట్టు వదలని విక్రమార్కుడిలా రైతుల పక్షాన నిలబడి సాధించిన తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుందిల్ల గ్రామ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గోల్కొండ ఇబ్రహీం బాగ్‌లో కారు బీభత్సం..చిన్నారి మృతి





**హైదరాబాద్** గోల్కొండ పోలీసు పరిధిలోని ఇబ్రహీం బాగ్ లో ఒక కారు బీభత్సం సృష్టించింది.ఘటన లో ఒక చిన్నారి మృతి చెందింది. కారు రాంగ్ రూట్ లో ర్యాష్ గా దూసుకొచ్చింది. ముందు వెళుతున్న బైక్ ను ఢీ కొట్టింది. బైక్ పై వెళుతున్న చిన్నారి మృతి చెందగా తల్లిదండ్రులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కారులోని వ్యక్తి మద్యం సేవించి ఉన్నట్లు స్థానికులు చెపుతున్నారు. స్పాట్ కు చేరుకున్న గోల్కొండ పోలీసులు కార్ డ్రైవ్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీశైలంలో పోటెత్తిన పర్యాటకులు

**నంద్యాల** శ్రీశైలం డ్యామ్ రెండు వైపుల సుమారు అటు 4 కిలోమీటర్లు ఇటు 4 కిలోమీటర్లు మేర ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు లేకపోవడంతో వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. వాహనాలు రోడ్డుపైనే నిలిపి సెల్ఫీ మోజులో యాత్రికులు పడిపోయారు. దాంతో పలువురు ట్రాఫిక్ తో ఇబ్బందులు పడుతున్నారు.

## సాగర్‌కు భారీ వరద ప్రవాహం

**నల్గోండ** నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం చేరుతోంది. ఇన్ ఫ్లో : 5 లక్షల క్యూసెక్కులు. ఇదే కంటిన్యూ అయితే రెండు రోజుల్లో సాగర్ క్రస్ట్ గేట్లు తెరుచుకునే అవకాశం వుంటుంది. ఆది వారం రాత్రి లేక సోమవారం గేట్లు తెరిచే అవకాశం వుంది. ప్రస్తుత సాగర్ నీటిమట్టం : 550 అడుగులు?210 టీఎంసీలు. పూర్తి స్థాయి నీటిమట్టం : 590 అడుగులు?.312 టీఎంసీలు

## భారీ స్థాయిలో గంజాయి స్వాధీనం

**భద్రాద్రి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ స్థాయిలో గంజాయి పట్టుబడింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పల్లె ప్రకృతి వనం వద్ద జిల్లా టాస్కోర్స్ అధికారులు బూర్గంపాడు పోలీసులు సంయుక్తంగా వాహన తనిఖీ నిర్వహిస్తూండగా వేగంగా వస్తున్న మూడు కార్లను ఆపి వాటిలో తనిఖీ చేయగా బ్రౌన్ కలర్ ప్యాకెట్ల లో ఉన్న నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని ఆ కారులో ఆ కారులో గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారి నుండి 7 సెల్ ఫోన్లు ఎనిమిది వేల రూపాయల నగదు 247 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ తెలిపారుజ నిందితులతో కలసి వ్యాపారం చేసే ప్రధన నిందితుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన శివశంకర్ రెడ్డి అనే వ్యక్తి సీలేరు ప్రాంతం నుండి గంజాయిని కిలోలలో మోహన్ రావు,రామారావు ద్వారాసేకరించి హైదరాబాద్ లోని మహేందర్ సింగ్ అనే వ్యక్తి కి సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తెలింది గతకొంతకాలంగా చింతూరు,డొంకరాయి, సీలేరు ప్రాంతాలనుండి గంజాయిని సేకరిస్తూ హైదరాబాద్ మరియూ వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు విచారణలో తెలిపారు..

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దళిత సంఘాలు

**డిచ్ పల్లి** నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం ధర్మారం ( బి)గ్రామ దళితులు ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడాన్ని హర్శిస్తూ దళిత దళపతి మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేశారు.. ఒక్కరికి ఒకరు మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు.. గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. 50 ఏళ్ల పోరాటం ఫలించిందని ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సేమ్ రేవంత్ రెడ్డి ప్రకటించడం తమక ఎంతో సంతోషదాయకంగా ఉందని పేర్కొన్నారు గ్రామ దళిత పెద్దలు ఆదాము, సోమనాథ్,ఎల్లయ్య యువకులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రమదానం


**నిజామాబాద్** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లో నిర్మించే రైల్వే బ్రిడ్జీ ప్రాంతాలలో టీడీపీ ఖ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు..మక్లూర్ మండలంలోని అడివి మామిడిపల్లి గ్రామంలో రైల్వే పనులు నత్త నడకన నడుస్తున్నాయని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ మండిపడ్డారు.... నత్త నడకన నడుస్తున్న రైల్వే బ్రిడ్జి పనుల కారణంగా బ్రిడ్జి పక్కన దారి అద్వాన స్థితిలో ఉందని పలుమార్లు వాహనదారులు కింద పడ్డ పట్టించుకునే నాధుడు లేడని అన్నారు.గత ఏడు సంవత్సరాల నుండి బ్రిడ్జి పనులు నత్తనడకన నడుస్తున్నయని బ్రిడ్జి పనులు ఇప్పటికీ పూర్తకాకపోవడం సిగ్గుచేటన్నారు.... స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ చూపి ఈ అద్వాన పరిస్థితి చూసైనా పనులు త్వరగా పూర్తయ్యేలా చేయాలని అన్నారు.. అధికారులు,నాయకులు సైతం ఈ రోడ్డుపైన వెళుతూ కనీసం చూసి చూడనట్టు వెళ్లడం సిగ్గుచేటని అన్నారు....

## బ్యాంకు ముందు రైతుల అందోళన

**నిజామాబాద్** నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ ముందు రైతు ఆందోళన నిర్వహించారు.బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రుణ మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసిన రెంజల్ బ్యాంక్ అధికారులు మాత్రం దానిని పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు... బ్యాంక్ అధికారులకు ఎందుకు రాలేదని అడిగితే టోల్ ఫ్రీ నంబర్ కాల్ చేయాలని సమాధానం చెబుతున్నారని మండిపడ్డారు.

## జిల్లా కలెక్టర్‌తో మర్యాదపూర్వకంగా కలిసిన కొమిరెడ్డి కరం

**మెట్ పల్లి** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయన కలెక్టర్ తో మాట్లాడుతూ, ఇటీవల పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల ఘటనను దృష్టిలో పెట్టుకొని కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలను ఆనుకుని ఉన్న, చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేల చూడాలని, పాఠశాలల్లో అలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే పల్లెలు, పట్టణాలు అని తేడా లేకుండా విష జ్వరాలు విజృంభిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. వర్షాకాలం సీజన్లో కలుషిత నీరు, పారిశుధ్యం లోపించి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఇంటింటికి వెళ్లి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఆదేశించాలని కోరారు, ఆయన వెంట న్యాయవాది రాంబాబు తదితరులు ఉన్నారు.




# కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి

## - నవీన్ పోలిశెట్టి తాజా వీడియో విడుదల

జాతిరత్నాలు ఫేమ్ హీరో నవీన్ పొలిశెట్టికి ఇటీవలే అమెరికాలో యాక్సిడెంట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆయన చేతికి,కాలికి ఫ్రాక్చర్ అయింది. తనకు జరిగిన ప్రమాదంపై, తాను ఉన్న పరిస్థితిపై తన ఫ్యాన్స్ కోసం ఇటీవలే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదం నుంచి..కోలుకునే ప్రక్రియ కాస్త నెమ్మదిగా సాగుతోందని నవీన్ పోలిశెట్టి వెల్లడించారు. తాజాగా నవీన్ పొలిశెట్టి అభిమానుల కోసం చేతికి కట్టుతో ఉన్న కొత్త వీడియోను షేర్ చేశాడు. 'లైఫ్ ఒక జిందగీ అయిపోయింది..త్వరలో కలుద్దాం జానే జిగర్స్' అంటూ క్యాప్షన్ తో ప్రస్తుత హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. 'సింగిల్ హ్యాండ్ గణేశ్' అంటూ వెంకటేశ్ చెప్పిన డైలాగు..'చెయ్యి చూశావా ఎంత రఫ్‌గా ఉందో' అని చిరంజీవి చెప్పిన డైలాగులను టీవీలో పెట్టుకొని తనను తానే ట్రోల్ చేసుకుంటూ నవ్వులు పూయించారు.

అలాగే మరికొన్ని మీమ్స్ తో ఫ్యాన్స్ ను నవ్వించే ప్రయత్నం చేస్తూనే ప్రస్తుతం తాను పడే కష్టాన్ని చూపెట్టాడు. ఇక చివర్లో 'జీవితంలో వచ్చిన కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి. 'హాస్యమే మనకు ధైర్యాన్నిస్తుంది. మీ అందరినీ నవ్వించడం నాకెంతో ఇష్టం. పూర్తిగా కోలుకున్న తర్వాత బిగ్ స్క్రీన్‌పై మీ అందరినీ కలుస్తాను' అని వీడియోలో రాసుకొచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

ఇటీవలే మిస్ శెట్టి మిస్టర్ పిలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నవీన్ డీసెంట్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తరువాత అనగనగా ఒకరాజు అనే సినిమా చేస్తున్నారు నవీన్. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో లేటెస్ట్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా కాకుండా మరో రెండు క్రేజీ సినిమాలను కూడా లైన్లో పెట్టాడు నవీన్ పోలిశెట్టి.

# మా రెమ్యూనరేషన్ కాదు. హీరోలను అడగండి



బాలీవుడ్ అగ్ర నటులు అజయ్ దేవగణ్, టబు ప్రధాన పాత్రల్లో నటించిన ప్రేమకథా చిత్రం 'ఔర్ మే కహా దమ్ థా'. ఈ సినిమాకు నీరజ్ పాండే దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే రీసెంట్‌గా ఈ సినిమా ప్రమోషన్‌లో పాల్గోన్న టబు పారితోషికం వ్యత్యాసాలపై గట్టిగా స్పందించింది. ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక రిపోర్టర్ ఈ సినిమాకు మీ రెమ్యూనరేషన్ ఎంత అని అడుగుతాడు. దీనిపై స్పందించిన టబు ప్రతిసారి ఈ ప్రశ్నను హీరోయినులను మాత్రామే ఎందుకు అడుగుతారు. నిర్మాతలను అడగవచ్చు కదా! అలాగే మీకు మాత్రమే ఎందుకు ఎక్కువ రెమ్యూనరేషన్ ఇస్తున్నారు అంటూ హీరోలను కూడా అడగవచ్చు కదా? ఇలా మీరు అడిగితే ఇలాంటి విషయంలో ఎన్నో మార్పులు వస్తాయి అని టబు తెలిపారు. రీసెంట్‌గా బాలీవుడ్‌లో క్రూ అనే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. కరీనా కపూర్, టబు, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం రూ.100 కోట్ల వసుళ్లను రాబట్టింది. మరోవైపు ఇప్పటికే అజయ్‌తో కలిసి టబు హిందీ 'దృశ్యం'తో పాటు దే దే ప్యార్ దే సినిమాలో నటించారు. ఇక 'ఔర్ మే కహా దమ్ థా' చిత్రంలో వీరి కాంబో రిపీట్ అవుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చిన్న వయసు నుంచే ఇష్టాన్ని పెంచుకున్న కృష్ణ(అజయ్), వసుధ (టబు)లు ఒకరంటే ఒకరికి ప్రాణం ఉండి ఎందుకు విడిపోయారు? మళ్లీ తిరిగి కలిశారా? లేదా? విడిపోయిన తర్వాత వారి జీవితాల్లో వచ్చిన మార్పులు ఏమిటి? అనే ఆసక్తికర అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది.

# సోషల్ మీడియా ట్రోల్స్ పట్టించుకోను

## - మనసులో మాట చెప్పిన బ్యూటీ జాన్వీ



తనపై ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్‌లో వచ్చే ట్రోల్స్ గురించి తన సోదరి చెప్పేవరకు తెలియదని బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అన్నారు. తాజా చిత్రం 'ఉలఝ్' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వీటిపై స్పందించారు. 'నాకు సోషల్ మీడియా అంటే భయం. దానికి దూరంగా ఉంటాను. 'రెడిట్‌లో చాలా మంది నిన్ను ట్రోల్ చేస్తున్నారు అక్క' అని ఖుషీ చెప్పే వరకు నాకు తెలియదు. వాటిని చూశాక ఎలా స్పందించాలో అర్థంకాలేదు. అందులో దారుణమైన ట్రోల్స్ కూడా ఉన్నాయి. వాటిని నేను పట్టించుకోను' అని చెప్పారు.గతంలోనూ జాన్వీ ఆన్‌లైన్ వేదికగా స్టార్ కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై పలుసార్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడిన వాళ్లే.. రేపు తిడతారు. మనకు తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం ఎందుకు' అని అన్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ 'ఉలఝ్' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.


# సూర్య కంగువతో పోటీపడలేరు నిర్మాత

శివ దర్శకత్వంలో సూర్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'కంగువా' రెండు భాగాలుగా ఇది రానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్ర నిర్మాత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాపై అంచనాలను పెంచారు.అక్టోబర్ 10న ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇదే తేదీన మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ పోటీపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ మాట్లాడుతూ.. 'కంగువ' కంటెంట్ గురించి తెలియదు కాబట్టి.. దీని మొదటి భాగం వచ్చే తేదీకి మరికొన్ని సినిమాలు విడుదలయ్యే అవకాశం ఉంది. కానీ, 'కంగువ2'తో మాత్రం ఎవ్వరూ పోటీకి రాలేరు. ఈ విషయాన్ని నమ్మకంతో చెబుతున్నాను. సినిమా కంటెంట్ అంత బలమైనది' అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. గతంలోనూ నిర్మాత సినిమా ఫలితంపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రూ.1000 కోట్లు సాధించడమే లక్ష్యమన్నారు. సీక్వెల్‌కు కథ సిద్ధంగా ఉందన్నారు. పార్ట్ 1 విజయం ఆధారంగా సీక్వెల్ ఎ÷-లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు.




# రాజమౌళి..లెజెండ్ డైరెక్టర్

## ప్రముఖుల అభినందనలు



రాజమౌళి వ్యక్తిగత, సినీ కెరీర్‌పై ఇటీవల దిగ్గజ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్'టైటిల్‌తో ఓ డాక్యుమెంటరీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాఘవ్ ఖన్నా దీనిని రూపొందించారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో రాజమౌళి వ్యక్తిగత జీవితాన్ని, సినిమాల రూపకల్పన వెనుక జరిగిన మేకింగ్ విషయాలను చూపించారు. రాజమౌళితోపాటు వారి ఫ్యామిలీ మెంబర్స్, హీరోలైన ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానాలతో జక్కన్నతో వర్క్ ఎక్స్ పీరియన్స్‌ను చూపించారు. 'మగధీర' గురించి రామ్ చరణ్, తన స్టూడెంట్ నెం.1, సింహాద్రి గురించి ఎన్టీఆర్ ఆసక్తికరమైన సంగతులు చెప్పుకొచ్చారు. సినిమాల పరంగా రాజమౌళి ఫ్యామిలీ బ్యాగ్రౌండ్.. దర్శకుడిగా అతని కెరీర్ ఎలా ప్రారంభమైందనేది మొదలు సినిమాలకు ఏ ఫిల్మ్ బై ఎస్. ఎస్. రాజమౌళి అనే ట్యాగ్‌లైన్ పెట్టే స్థాయి వరకు ఎలా ఎదిగారనే విషయాలను రాజమౌళి చెప్పుకొచ్చారు. అలానే రాజమౌళి తనను ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన 'బాహుబలి' సినిమా, అందులోని పాత్రల గురించి మాట్లాడారు. ఈ సినిమా రిలీజ్ రోజు ఎ÷-లాప్ టాక్ రావడం, కట్టప్ప క్యారెక్టర్‌ను తక్కువగా చూపించడం వంటి విషయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్నింటిని మించి 'సింహాద్రి' సినిమా చూసి చిరంజీవి రాజమౌళి దర్శకత్వ ప్రతిభకు థ్రిల్ అయ్యారని రామ్ చరణ్ చెప్పటం హాట్ టాపిక్ అయింది. అలాగే రాజమౌళితో వర్క్ చూశాక ఆయన సినిమాలో చేసేందుకు ఎంత పెద్ద హాలీవుడ్ నటుడైనా కాదనలేరని.. అంత గౌరవం రాజమౌళి పొందారని జేమ్స్ కెమోరూన్ కామెంట్స్ చేశారు. జో రుస్సో మాట్లాడుతూ 'ఆర్ఆర్ఆర్' సినిమాను చూసి సినీ ప్రపంచం విస్తుపోయిందని, దర్శకుడిగా రాజమౌళి పొటెన్షియల్ ప్రపంచవ్యాప్తంగా తెలిసిందన్నారు. హాలీవుడ్ నిర్మాతలు రాజమౌళితో సినిమాలు చేసేందుకు ముందుకొచ్చారాని, కానీ రాజమౌళి హాలీవుడ్‌కు వస్తారా? లేక ఇలానే తన వర్క్‌ను కంటిన్యూ చేస్తారా అనేది ఆయన ఇష్టమని రూసో అన్నారు.

## ప్రమాదంలో విద్యార్థి ప్రయాణం

# ప్రాణాలతో చెలగాటం

- నిబంధనలు పాటించని బస్సు డ్రైవర్లు
- అతివేగంతో ప్రయాణంపట్టించుకోని రవాణాశాఖ అధికారులు
- పెరుగుతున్న జనాభా తగ్గుతున్న బస్సులు

ప్రజా రవాణా వ్యవస్థ పై దృష్టి సాధించని ప్రభుత్వాలు

( ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో) 9394334646



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రమాదం అంచున విద్యార్థుల ప్రయాణం కొనసాగిస్తున్నారు. కిక్కిరిసిన ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తూ బతుకు జీవుడా అంటూ ఇళ్లకు చేరుకుంటున్నారు. రద్దీకి తగ్గ బస్సులను ఏర్పాటు చేయటంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పూర్తిగా విఫలం చెందిందని పలువురు అనుకుంటున్నారు. హబ్సిగూడ నుండి ఉప్పల్ పోయే బస్సులో ప్రాంతంలో అనేక పాఠశాలలో,కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలకు సంబంధించిన వందల మంది విద్యార్థులు సిటీ నుండి రాకపోకలు సాగిస్తున్నారు. ఆర్థికంగా స్థోమత గల విద్యార్థులు ప్రైవేటు వాహనాలలో వెల్తున్నారు. స్థోమత లేని వారు గత్యంతరం లేక ఆర్టీసీ బస్సులలో ఫుట్ బోర్డుతో నరకయాతన అనుభవిస్తూ ప్రమాదం అంచున ప్రయాణం చేస్తున్నారు. ఎప్పుడు ఏమి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని విద్యార్థుల తల్లి తండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ప్రాణాలతో కొంతమంది బస్ డ్రైవర్లు చెలగాటమాడుతున్నారు. కనీస నిబంధనలు పాటించకుండా పరిమితికి మించి విద్యార్థులను బస్సుల్లోకి ఎక్కించుకొని అతివేగంతో ప్రయాణం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఇక అంతేనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కిక్కిరిసిపోయే రోడ్లు, దానికి తోడు పరిమితికి మించి బస్సులో ప్రయాణికుల తాకిడి రెండు కాళ్లపై సరిగ్గా నిలుచుకోవడానికి కూడా ప్లేస్ లేని ఆర్టీసీ బస్సులో గాలి కూడా ఆడని స్థితిలో ప్రయాణం చేస్తూ ప్రయాణమంతా ఎత్తేసి కుదేసినట్టే అనిపిస్తుంది. దిగాల్సిన స్టాప్ లో దిగేసరికి, చెదిరిపోయిన జుట్టు, ఊడిపోయిన టక్కు, తొక్కి తొక్కి నలిగిపోయిన పాదాలు, ఒళ్లంతా హూనమైన ఫీలింగ్. ఒకరకంగా పొద్దున పూట, సాయంత్రం పూట సిటీ బస్సుల్లో ప్రయాణం అంటే నరకాన్ని తలపిస్తుందంటే అతిశయోక్తి కాదు. ఉదయం 8గం.- 11గం. మధ్యలో బస్సులన్ని కిక్కిరిసిపోయి ఉంటుండంతో చాలామంది విద్యార్థులు ఫుట్ బోర్డుల వద్ద వేలాడుతూ కనిపిస్తున్న పరిస్థితి. కేవలం ఒక్క కాలుతో బ్యాలెన్స్ చేసుకుంటూ పదుల కొద్ది విద్యార్థులు ఫుట్ బోర్డు వద్ద వేలాడుతూ కనిపిస్తుంటారు. ఈ క్రమంలో ప్రతీ రోజూ కొంతమంది గాయపడుతూనే ఉన్నారు. విద్యార్థులు వెళ్లే కాలేజీలు, స్కూళ్ల మార్గంలో సరైనన్ని బస్సులు నడపకపోవడం, బస్సుల సంఖ్యను



పెంచకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని చెప్పాలి. దాదాపు చాలామంది ఆర్టీసీ పాసుల మీదే ఆధారపడటంతో ఉదయాన్నే బస్టాప్ కు చేరుకుంటారు. బస్సులు ఎంత కిక్కిరిసిపోయినా సరే సమయానికి ఆఫీసుకో, కాలేజీకో చేరుకోవాలంటే ఎలాగోలా అందులో దూరాల్సిందే. లక్షల కోట్ల బడ్జెట్ అని చెప్పుకునే ప్రభుత్వాలు ప్రజలకు ముఖ్యమైన ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నాయి మరి ఈ లక్షల కోట్ల బడ్జెట్ పేరుకేనా.? అంటే అది వాళ్లకే తెలియాలి. కనీసం పూర్తిస్థాయిలో ఆర్టీసీ బస్సులను కూడా ఏర్పాటు చేయలేని ప్రభుత్వాలు ఉండి ప్రజలకు ఏం ఉపయోగమో పాలకులకే తెలియాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరికేలా లేదు. విద్యార్థులు ప్రమాదం అంచున ప్రయాణాలు కొనసాగిస్తున్నారని రహదారి భద్రత అధికారులు, విద్యాశాఖ అధికారులు స్పందించి బస్సు డ్రైవర్ల ఆగడాలను అదుపు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు. రహదారి భద్రత, విద్యాశాఖ పర్యవేక్షణ అధికారులు స్పందించి బస్సు డ్రైవర్ల అధిక లోడు అరికట్టి ప్రమాదాలు జరగకముందే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఓలా షోరూమ్ వద్ద

# బాధితుల ధర్నా




**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** ఓలా హటావో, జాన్ బచావో అని నినాదాలు చేస్తూ బేగంలోని ఓలా ఎలక్ట్రిక్ బైక్ షోరూమ్ ముందు బైక్ వినియోగ బాధితులు ఆందోళన చేశారు. ఈ బైక్ వాడడం ద్వారా అన్ని ఇబ్బందులే ఉన్నాయని వారు ఆరోపించారు. బైక్ కొని ఇబ్బందులు పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఈశ్వర్ అనే బైక్ వినియోగ దారుడు మాట్లాడుతూ రన్నింగ్ లో బైక్ సస్పెన్షన్ రాడు విరిగి తన కొడుకు తీవ్రగాయాలపాలయ్యాడని తృటిలో ప్రాణాలతో బయట పడ్డాడని తెలిపారు. ఈ విషయాన్ని షోరూమ్ సిబ్బంది దృష్టికి తీసుకు రాగా హాస్పిటల్ ఖర్చులు చెల్లిచడంతో పాటు, కొత్త బైక్ ను ఇస్తామని హామీ నిచ్చారని పేర్కొన్నారు. కానీ నెలలు గడుస్తున్నా ఎటువంటి స్పందన రావడం లేదని అందుకే ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. మరికొంత మంది వినియోగదారులు సైతం బైక్ వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సర్వీసింగ్ చేయడానికి కూడా చాలా రోజుల సమయం తీసుకుంటున్నారని, చివరకు స్పేర్ పార్ట్స్ సర్వీసింగ్ చేయకుండానే ఇస్తున్నారని వివరించారు బాధితులు.

## దళితబంధు దారి మళ్లితే చర్యలు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరిక



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్దిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్దిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్దిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్దిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్దిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.

## అక్రమ నిర్మాణాల అండ కోసమే

# ఎమ్మెల్యేతో ప్రోగ్రామా.?

- నాచారం డివిజన్ లో ఇందిరా హై స్కూల్ కొత్త జిమ్మిక్కులు
- కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని పావులుగా ఉపయోగించుకుంటున్నారా.?
- విద్యార్థులకు నీతి నిజాయితీ, నీతి సూత్రాలు చెప్పడమేనా పాటించరా.?
- అవినీతి అక్రమాలను సహించని ఎమ్మెల్యే మరి ఇంద్ర హై స్కూల్ అక్రమ నిర్మాణాలను కూల్చకుండ అడ్డుకుంటారా.?




ప్రజాప్రశ్న

పాఠాలు నేర్పేవారికి..

గుణ పాఠాలు నేర్పేది ఎవరు.?


ప్రజాప్రశ్న

ఏసీపీకి ఎందుకింత నిర్లక్ష్యం

నాచారం (ప్రశ్న న్యూస్) నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరా హై స్కూల్ ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో నష్టం తెస్తూ భారీ అక్రమ నిర్మాణాలను చేపట్టింది. అయితే ఈ అవినీతి అక్రమాలపై పత్రికలో కథనాలు రావడంతో అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. దానితో ఏం చేయాలో అర్థం కాక స్కూల్ యజమాన్యం తన వక్రబుద్ధితో ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు అండగా ఎవరైతే బాగుంటారబ్బా ఇంకెవరు సమయానికి గుర్తుకు వచ్చేది ప్రజాప్రతినిధులే ఎందుకంటే అవినీతి అక్రమాలకు అండగ నిలిచేది వాళ్లే అన్న ధైర్యంతో ఈ అక్రమ నిర్మాణాలను ఎలాగైనా కాపాడుకోవాలని ఓ దుర్బుద్ధితో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ను ఇందిర హై స్కూల్ ఇన్వెస్టిటూర్ సరమని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిలవడం ఉప్పల్ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి అక్రమ నిర్మాణాలపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీరియస్ గా ఉంటారు ఏదైనా నీతి నిజాయితీగా వెళ్లాలని గత నెల రోజుల క్రితం ఉప్పల్ సర్కిల్ అధికారులపై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని బహిరంగంగా నిలదీశారు. ఇలాంటిది పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఎవరి పాచికలు వాళ్లయి కానీ ఆ పాచికలలో అస్త్రంగా స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఇందిరా హై స్కూల్ యాజమాన్యం ఉపయోగించుకోవచ్చు ఏమో అని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరగకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటారన్న ధైర్యంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేని, కార్పొరేటర్ ని పిలిచారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


ప్రజాప్రశ్న

అక్రమ నిర్మాణాలే స్కూళ్ల భవనాలు

మరి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అవినీతి అక్రమాలను సహించరని అందరికీ తెలిసిందే మరి ఈ అక్రమ నిర్మాణాలను

ఆయన ప్రోత్సహించి కూల్చివేతలు చేయకుండా అడ్డుకుంటారో లేక నీతి నిజాయితీకి అలాగే కట్టుబడి ఉంటారో వేచి చూద్దాం.

## శ్రీశైలంలో పర్యాటకుల సందడి

- ప్రాజెక్ట్ అందాలు వీక్షించేందుకు భారీగా రాక
- వాహనాలతో పదికిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్):** శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడ్డారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588